సూర్య
నేటి దినపత్రిక
ఆదివారం 25 ఫిబ్రవరి 2024 పేజీలు 6
ప్రకాశం బాపట్ల

## జిల్లాలోని పెండింగ్ ఫామ్స్ వెంటనే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో పెండింగ్ ఫామ్స్ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం ప్రకాశం భవనంఓలని వీడియో కాన్ఫిరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా అధికారులతో మాట్లాడా రు. జిల్లాలోని అన్ని నియోజక వర్గలలో పెండింగ్‌లో ఉన్న ఫామ్స్ వెంటనే పూర్తి చెయాలని జిల్లా అధికారులను కోరారు. ఓటు ఎలా వెయ్యాలో డెమో కార్యక్రమం అధికారులకు చూపించారు. ప్రతీ నియోజకవర్గంలో సమస్యత్మక పోలింగి పోలింగ్ స్టేషన్లు వెంటనే గుర్తించాలని, కౌంటింగ్ సెంటర్ల వివరాలు తెలిపాలని అధికారులని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, డిఆర్వో రామిశెట్టి శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మినా, ఆర్డీవో ఒంగోలు, కనిగిరి ఆర్డీవో జాన్, జిల్లా ఎలక్షన్ సూపరంటెండ్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ రసూల్, టీడీపీ స్వరూప్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, సిపిఎం బి. రఘురామ్, పలువురు ఏఈఆర్వోలు మండల తాసిల్దార్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రణక్షేత్రంలోకి ఉద్దండులు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**



ఎన్నికల రణక్షేత్రంలోకి అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొనే అభ్యర్థులను తెలుగుదేశం, జనసేన కూటమి రంగంలోకి దించేలా అభ్యర్థులను ప్రకటించింది. శనివారం ఉండవల్లిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నివాసంలో చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ 2024 ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేశారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల పరిధిలోని ఉద్దండులను ఎన్నికల బరిలో ఉంచేలా పేర్లను ప్రకటించారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని 6 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, ఒంగోలు పార్లమెంట్ పరిధిలో నలుగురు అభ్యర్థులను ప్రకటించారు. తొలి జాబితాలో రెండు జిల్లాలోని సిట్టింగ్ ఎమ్మెల్యేలకు అక్కడే మరోసారి అవకాశం కల్పించారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని టిడిపి ఒంగోలు అభ్యర్థిగా దామచర్ల జనార్ధన్‌ను ప్రకటించారు. ఈయన గతంలో ఒంగోలు ఎమ్మెల్యేగా గెలుపొంది ఉన్నారు. కొండపి సిట్టింగ్ ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామికి మరోసారి అక్కడి నుంచి పోటీలో దించనున్నారు. ఇప్పటికే స్వామి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి 2024 హ్యాట్రిగ్ వైపు దూసుకువెళుతున్నారు. కనిగిరి అసెంబ్లీ అభ్యర్థిగా ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని ప్రకటించారు.

ఉగ్రనరసింహారెడ్డి గతంలో కనిగిరి ఎమ్మెల్యేగా గెలుపొందారు. యర్రగొండపాలెం ఎస్సీ రిజర్వుడు స్థానం నుంచి టిడిపి అసెంబ్లీ అభ్యర్తిగా గూడూరి ఎరిక్షన్‌బాబును ప్రకటించడం

మిగతా 6లో

**ఒంగోలు, బాపట్ల పార్లమెంట్ పరిధిలో 10 అసెంబ్లీలకు అభ్యర్థుల ప్రకటన**

**ఒంగోలు పరిధిలో నాలుగు, బాపట్ల పరిధిలో ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు**

**టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ మరోసారి అవకాశం**

**10 అసెంబ్లీలో నాలుగు ఎస్సీ రిజర్వుడు స్థానాలు**

**టిడిపిని నమ్ముకున్న వారికి, కష్టపడిన వారికి తొలి జాబితాలో అవకాశం**

**నియోజకవర్గాల్లో అంబరాన్నంటిన టిడిపి సంబరాలు**

## ఎమ్మెల్యే ఏలూరి ప్రొఫైల్



**పేరు:** ఏలూరి సాంబశివరావు, శాసనసభ్యులు పర్చూరు నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు

**తండ్రి పేరు:** కీ।శే। ఏలూరి నాగేశ్వరరావు, సుశీలమ్మ

**సతీమణి:** మాలతి

కుమారులు: దివ్యేష్‌బాబు, మైనాంక్ తారక్

**సామాజికవర్గం:** కమ్మ

**వయస్సు:** 47 (జనవరి 26, 1977)

**స్వగ్రామం:** కోనంకి గ్రామం పోస్ట్, మార్టూరు మండలం, పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్

**నివాసం:** 3-37ఏ ఇసుక దర్శి, మార్టూరు మండలం

**విద్యార్హత:** ఎమ్మెస్సీ, హార్టికల్చర్, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం.

బిఎస్సీ, హార్టికల్చర్, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్

**ప్రాథమిక విద్య:** ఎ.యు.సి. స్కూల్, కోనంకి, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా

**ప్రాథమికోన్నత విద్య :** 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు

**ఇంటర్మీడియట్:** ఎ.పి రెసిడెన్షియల్ స్కూల్, గణపవరం, ప్రకాశం జిల్లా, నాగ భైరవ జూనియర్ కాలేజ్ గుండ్లపల్లి, ప్రకాశం జిల్లా.

**లక్ష్యం:** తెలుగుదేశం పార్టీ పిలుపు ఇచ్చిన అన్ని ఉద్యమాల్లో పాల్గొంటూ, రాష్ట్ర అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న అధినేత చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం.

– వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చే యజ్ఞంలో భాగంగా వివిధ రకాల పంటలలో వ్యూహాత్మక సాగు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, కోత అనంతరం నిల్వ మార్కెటింగ్ సౌకర్యాల మెరుగుదల.

– అర్హులైన ప్రతి పేదవానికి నివాసం కల్పించడం పేదల జీవితాలు వెలుగులు

**సేవా కార్యక్రమాలు:** లక్ష మందికి కంటిచూపు అందించాలనే సంకల్పంతో విస్తృతంగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తూ... పేదల జీవితాల్లో మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ వైద్య సేవలు.

**రైతు నేస్తంగా...**

ప్రకృతి విపత్తుల సమయంలో వైకాపా ప్రభుత్వం ముఖం చాటేయడంతో తన సొంత ట్రస్టు ద్వారా నియోజకవర్గంలోని వేలాది మంది అన్నదాతలకు ఉచితంగా మిరపనారు, భారీ ఎత్తున తైవాన్స్ పేర్లు పంపిణీ చేసిన ఘనత.

**వ్యవస్థాపకులు:** తెలుగు వ్యవసాయ నిపుణుల విభాగం

**సంపాదకులు:** 'అగ్రిక్లినిక్' సమగ్ర వ్యవసాయ తెలుగు మాసపత్రిక 'తెలుగు రైతు' త్రైమాసిక పత్రిక

**ఫౌండర్:** నోవా అగ్రిటెక్ లిమిటెడ్, హైదరాబాద్.




# ఎమ్మెల్యే బుర్రా వైపు అధిష్టానం చూపు

**ఇప్పటి వరకు నియోజవకర్గంలో అడుగుపెట్టని నూతన సమన్వయకర్త అరవిందయాదవ్**

**కందుకూరు రాజకీయ పరిస్థితుల కారణంతో వెనకడుగు**

**నష్టాన్ని గ్రహించిన వైకాపా అధిష్టానం**

**కందుకూరు సమస్యను ఒంగోలులో సిఎం దృష్టికి తీసుకొని వెళ్లిన వైకాపా నాయకులు**

**ఎమ్మెల్యే బుర్రాను రంగంలోకి దించేలా కసరత్తు**



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులో బీసీ కల నెరవేరేనా.. బడుగులు వచ్చిన ఛాన్స్‌ను నిలబెట్టుకుంటారా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ నినాదం సక్సెస్ అయ్యేనా.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనలో భాగస్వాములు అయ్యేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారా అనేది ప్రస్తుతం జరుగుతున్న చర్చ. అయితే కందుకూరు వైకాపా సమన్వయకర్తగా బీసీ సామాజికవర్గానికి చెందిన అరవింద వెనకడుగు వేయడంతో వైకాపా అధిష్టానం తన దృష్టిని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌పై తన దృష్టిని మరల్చి రాబోయే ఎన్నికల్లో కందుకూరు నుంచి ఎమ్మెల్యే బుర్రాను కందుకూరులో పోటీ చేయించేలా పావులు కదుపుతుంది.

2024 సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు అసెంబ్లీ స్థానాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బీసీ సమాజికవర్గానికి కేటాయించేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు గత రెండు నెలల నుంచి ప్రకాశం, నెల్లూరు జిల్లా పరిధిలోని బీసీ నేతల అన్వేషణను ప్రారంభించారు. ఈక్రమంలో పలువువురు కందుకూరు నుంచి పోటీ చేసేందుకు ముందుకు వచ్చినప్పటికి ఎన్నికల ప్రమాణాలకు తగిన స్థాయిలేదని గుర్తించిన వైకాపా అధిష్టానం నిర్ణయం తీసుకోకుండా అభ్యర్థుల కోసం వెతుకులాట ప్రారంభించింది. ఈ క్రమంలో తొలుత నెల్లూరు సిటి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్‌ను ప్రతిపాదించిన వారు కందుకూరు నుంచి పోటీకు చేయమని అధిష్టానానికి తెలిపారు. దీంతో ఇన్‌చార్జ్‌ల నియామకంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి కనిగిరి ఇన్‌చార్జ్‌గా దద్దాల నారాయణను ప్రకటించడంతో ఎమ్మెల్యే బుర్రా పరిస్థితి డోలాయమానంగా మారింది. ఇదే సమయంలో కందుకూరులోను బీసీ అభ్యర్థిని ప్రకటించేందుకు మరోసారి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో చివరికి గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ పెంచలయ్య కుమార్తె కటారి అరవింద యాదవ్‌ను కందుకూరు వైకాపా సమన్వయకర్తగా వైకాపా అధిష్టానం ప్రకటించింది. అరవింద యాదవ్‌ను

మిగతా 6లో

## అష్టోత్తర శతకోటి నామ జపం నిర్వహించిన విశ్వహిందూ పరిషత్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళ ప్రముఖ్ బండ్రెడ్డి రజిని ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం పాత బస్టాండ్ సమీపాన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడికి అష్టోత్తర శతకోటి నామ జపం, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించి తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ సర్వపాపాలను దహింపజేయగల దైవం శ్రీ వేంకటేశ్వరుడు, శ్రీ వత్స వక్షసం శ్రీ శం శ్రీ లోలం శ్రీ కర గ్రహం శ్రీ మంత్రం శ్రీ నిధిం శ్రీ ధ్యాం శ్రీ నివాసం భజే అనీసం ఈ మంత్రాన్ని రోజు స్మరించుకుంటే ప్రతి పనిలో విజయం సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలోబుర్లే రత్తయ్య, సింగారావు, మద్దుల వెంకటేశ్వర్లు, గృహలక్ష్మి, అంగలకుదురు నటరాజన్, విజయలక్ష్మి, లలిత, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాపు సామాజిక వర్గం నుండి 70 మంది యువకులు టీడీపీ లో చేరిక



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల నియోజకవర్గ తెలు గు యువత అధ్యక్షులు ఉమ్మారెడ్డి వెంకటేష్ నాయుడు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంకు చెందిన కాపు సామాజిక వర్గానికి చెందిన 70 మంది యువకులు బాపట్ల పట్టణం లోని చీలు రోడ్డు వద్ద నుండి భారీ ర్యాలీ గా వచ్చి తెలు గుదేశం పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు.ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన వేగేశన



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, పడమర పిన్నిబోయిన వారి పాలెంలో వేంచేసిన శ్రీ గోపయ్య స్వామి, శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి కళ్యా ణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించిన బాపట్ల నియోజ వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేం ద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు.

## పోలేరమ్మ తల్లి మొదటి వార్షికోత్సవం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్ట ణం రైలు పేట నాలుగో వార్డు బావ రాజు తోట లో వేంచేసి యున్న శ్రీ పోలేరమ్మ తల్లి మొదటి వార్షికోత్సవం ఘనం గా నిర్వ హించారు. ఉదయం అభిషే కాలు, పొంగళ్ళు, మొక్కు బడులు అమ్మ వారికి చెల్లించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పాల జ్ఞానయ్య,( విగ్రహ దాత) పోలేరమ్మ తల్లి కమిటీ సభ్యు లు, వార్డు ప్రజలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 600 లీటర్ల బెల్లపు ఊట స్వాధీనం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నగరం స్టేషన్ సెబ్ సిఐ, ఆర్ యు వి ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని తన సిబ్బందితో దాడులు నిర్వహించగా దిండి పంచాయితీ పరిశా వారి పాలెం పడమర దిక్కున ఉన్న మడ అడవులలో 500 లీటర్ల నాటు సారాయికి ఉపయోగించే బెల్లపు ఊటను గుర్తించి స్వాధీనపరుచుకున్నామని సిఐ ప్రసాద్ తెలిపారు. బెల్లపు ఊటను తయారు చేసే పరికరాలను ధ్వంసం చేసిన నట్లు ఆయన తెలియజేశారు. ఎవరైనా నాటుసారా తయారు చేసిన, విక్రయాలు చేసినప్పటికీ వారికి జైలుశిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్సై ఏ.శేషమ్మ, సిబ్బంది సుందరయ్య, శివప్రసాద్ ,గోపి కృష్ణ, ఉన్నారు.

## సిద్ధం సన్నాహక సమావేశంలో వైసీపి ఇంచార్జి దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: మార్చి నెలలో అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో జరగనున్న సిద్ధం సభ కార్యక్రమానికి సంబంధించి ప్రకాశం, యస్.పి.యస్. నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్చార్జుల సమావేశం శనివారం నెల్లూరులో జరిగింది. ఈ సమావేశం ఎంపీ విజయసాయి రెడ్డి, డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రీజియన్ పార్టీ క్యాడర్ ప్రతిష్టాత్మకమైన సిద్ధం సభను శాసనసభ్యులు,ప్రతి నియోజకవర్గ సమన్వయకర్తలు, ప్రతిష్టాత్మమైన సిద్ధం సభను విజయవంతం చేయాలని నాయకులు తెలిపారు. జగనన్న సుపరిపాలనపై ప్రతి ఒక్కరికి తెలిపి సిద్ధం సభను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయి రెడ్డిని వైసీపి కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# బిఎల్‌ఓల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్.డి.ఓ






రేపల్లె, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా సక్రమంగా రూపొందించటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారిణి ఆర్.డి.ఓ. బి.ఎస్. హేల షారోన్ హెచ్చరించారు. పట్టణంలోని వీరవల్లి కోటయ్యను ఫంక్షన్ హాల్లో శనివారం బిఎల్ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల జాబితాలను నిశిత పరిశీలనతో మార్పులు, చేర్పులు చెయ్యలన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధాలు పెట్టుకోవద్దని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించిన విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులలో పక్షపాతంగా వ్యవహరిస్తే ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్క బిఎల్ఓ తమకు ఇచ్చిన ఓటర్ జాబితాలను పరిశీలించి వీలైనంత వరకు మరణ కేసులు, ఇతర ప్రాంతాలలో ఓట్లు ఉండి ఇక్కడ ఉంటే వారి అనుమతితో తొలగించాలన్నారు. అనంతరం స్వీప్ యాక్టివిటి అమలు చేస్తున్న తీరుపై బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు గుర్తించారా ? అక్కడ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియచెయలని సూచిం చారు.రేపల్లె మండల పరిధిలోని పోలింగ్ బూత్ నెం బర్ 91 మోళ్ళగుంట బిఎల్ఓ నరేంద్ర బాబును వివర ణకోరగా, తనకుఎటువంటి అవగాహన లేదని సమా ధానం చెప్పటంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 91 పోలింగ్ స్టేషన్ లో గతంలో రెండు కొట్లాట కేసులు నమోదు అయినట్లు చెప్పారు. ప్రతి బిఎల్ ఓ పరిధిలోని ఓట్లలో పురుషులు,స్త్రీలు ఎంతమంది ఓటర్లు ఉన్నారు అవగాహన కలిగి ఉండాలన్నారు. బూత్ లో ఎవరైనా ట్రాన్స్ జెండర్స్ ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు మొత్తం ఎంతమంది ఓటర్లు ఉన్నారు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికలకు సంభందించిన విధులను సీరియస్ గా తీసుకుని పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నగరం, నిజాంపట్నం, రేపల్లె, చెరుకుపల్లి తహశీల్దారులు, మున్సిపల్ కమిషనర్, సూపర్ వైజర్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

**రాజకీయ సంబంధాలు పెట్టుకోవద్దు**

బూత్ లెవల్ ఆఫీసర్స్ ఎవరు కూడా రాజకీయ నాయకులతో సంబంధాలు పెట్టుకోవద్దని ఎలక్షన్ కమిషన్ ఎన్నికలను సీరియస్ గా తీసుకుంటుందని ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా తమ విధులను నిర్వర్తించాలని అలా కాకుండా రాజకీయ నాయకులకు వత్తాసు పలికి ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేస్తే ఉద్యోగాలు పోయే పరిస్థితి కూడా ఉన్నాయని ఈ విషయాన్ని ప్రతి ఒక్క అధికారి గుర్తించాలని సూచించారు.

**సమావేశానికి రాని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోండి**

రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఓటరుకు ఏ విధంగా వివరించాలో తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన బిఎల్వోల సమీక్ష సమావేశానికి గైరహాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆర్డిఓ ఆదేశాలు జారీ చేశారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైన సహించేది లేదని హెచ్చరించారు.

## అనగాని హ్యాట్రిక్ కోసం నిరంతరం శ్రమిస్తా



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి కష్టసు ఖాలలో పాలుపంచుకుంటూ ప్రజల కోసం నిరం తరం శ్రమిస్తున్న స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ను మూ డో పర్యాయం ఎమ్మెల్యేగా గెలిపించే వరకు నిరంతరం శ్రమిస్తానని రేపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్ల డుతూ మరోసారి రేపల్లె నియోజ కవర్గానికి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ను అభ్యర్థిగా ప్రకటించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. గ్రామాలలో అభివృద్ధి జరిగింది అంటే అది ఒక్క అనగాని సత్యప్రసాద్ ద్వారానే జరిగిందని దానికి ఎన్నో నిదర్శనాలు కూడా ఉన్నాయన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే ఈ సంగతి ప్రతి గ్రామీణ ఓటర్ కు గుర్తుందని అందులో భాగంగానే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన పార్టీలకు పట్టం కట్టేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతి ఓటర్ కూడా ఎవరి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందో గమనించి అభివృద్ధి చేసే అనగాని కి ఓటు వేసి అఖండ మెజార్టీ కోసం కృషి చేయాలని రామాంజనేయులు కోరారు.

## నరేంద్ర వర్మకై గెలుపు తలుపు తీస్తాం: అప్పికట్ల



బాపట్ల రూరల్ మేజర్ న్యూస్ బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నరేంద్ర వర్మ కి, బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ ప్రకటించినందుకు అప్పికట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేసి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అందరూ కష్టపడి నరేంద్ర వర్మ ని అఖండ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. అప్పికట్ల నుండి ఇనగంటి గాంధీ, చింత గుంపల అమర్నాథ్, ఎనగంటి శ్రీనివాసరావు, కుర్ర ప్రభాకర్ రావు , పూండ్ల నుండి అప్పసాని మహేందర్ చౌదరి, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, ఆకరాజు సీతారామయ్య, సుబ్బారావు, ప్రమోద్, ఆచంట శ్రీనివాసరావు, శివన్నారాయణ, నల్లూరి శ్రీను, సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ కోసం రోడ్డు భద్రతా నియమాలు: జిల్లా ఎస్పీ



హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని, వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల రక్షణ కోసం రోడ్డు భద్రతా నియమాలు సూచించడం జరిగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో ఫిబ్రవరి 24న శనివారం జిల్లా పోలీస్ అధికారులు నో ఆక్సిడెంట్ డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్లాక్ స్పాట్స్/యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాల వద్ద విధులు నిర్వహిస్తూ వాహనచోదకులకు రోడ్డు భద్రత, రక్షణ, అతివేగం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పరిమితికి మించిన వేగంతో వెళ్లరాదని, తప్పనిసరిగా

## ప్రతి ఒక్కరూ ఓటు ప్రాధాన్యతను గుర్తించాలి: తహశీల్దార్ పద్మావతి




భట్టిప్రోలు,మేజర్ న్యూస్ : ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు ప్రాధాన్యతను గుర్తించి,ఓటు హక్కు వినియోగించుకుని,ఓటుకు ప్రాధాన్యత కల్పించాలని భట్టిప్రోలు మండల తహసీల్దారు సిహెచ్ పద్మావతి అన్నారు.శనివారం స్థానిక తమన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో స్వీ ప్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల నూతనంగా ఓటు హక్కు పొందిన ఓటర్లకు ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క విలువను తెలియజేయాలనే ఉద్దేశంతో, పాఠశాల విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.పాఠశాల నుండి ర్యాలీగా గ్రామంలో తిరిగిన అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవ హారం నిర్వహించారు. ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్ గుర్రం మురళీమోహన్ విద్యార్థులచే ర్యాలీలో నినాదాలు చేయించారు. "ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం,బుల్లెట్ కన్నా బ్యాలెట్ మిన్న,ప్రజాస్వామ్యానికి పునాది ఓటు"ఒక్కటే మార్గంఅనే నినాదాలు చేశారు.అనంతరం భట్టిప్రోలు గ్రామ సచివాలయంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వెల్లటూరు విద్యార్థులచే తయారు చేయబడిన ఈవీఎం మిషన్లతో డెమో మాన్ ఇవ్వటం జరిగిందని తహసిల్దారు పద్మావతి తెలిపారు.ఈ సందర్భంగాసచివాలయంలో,ఓటర్ ఓటు వేస్తున్నప్పుడు వివి ప్యాట్లో 7 సెకండ్ల పాటు స్లిప్పు కనిపిస్తుందని గుర్రం మురళీమోహన్ అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు శ్రీనివాస్,ఎంఈఓ ఎన్ దేవరాజ్,ఎస్ ఐ కాసుల శ్రీనివాసరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు,పలువు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భావ కవితా పాలవెల్లి దేవులపల్లి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దేవులపల్లి కృష్ణశాస్త్రి తెలుగు సాహితీ జగత్తులో భావకవిగా ప్రసిద్ధి నొందారని రావూరి నరసింహ వర్మ కొనియాడారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన దేవులపల్లి 44వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు .దేవులపల్లి వారు కృష్ణపక్షం, ఊర్వశి, అమృత వీణ, మహతి, బహుకాల దర్శనం వంటి కావ్యాలు రచించారన్నారు. వారు దాదాపు 70 సినిమాలకు 170 గీతాలే రచించినా తెలుగు సినీ సాహితీ జగత్తులో చెరగని ముద్ర వేశారన్నారు. మర్రి మల్యాద్రి రావు మాట్లాడుతూ దేవులపల్లి వారికి రెండు నంది అవార్డులతో పాటు పద్మభూషణ్ కళా ప్రపూర్ణ సాహిత్య అకాడమీ అవార్డులు లభించాయి అన్నారు. ఆంధ్ర షెల్లీగా ప్రసిద్ధి నొందిన దేవులపల్లి వారు ఘనాఘన సుందర, రావమ్మ మహాలక్ష్మి రావమ్మా ,రానిక నీకోసం సఖీ, కుశలమా నీకు కుశలమేనా ,నేలతో నీడ అన్నది మావి చిగురు తినగానే కోయిల కూసేనా, ఆకులో ఆకునై వంటి అద్భుత గీతాలు రచించి తెలుగు సినీ సాహిత్యానికి కావ్య గౌరవాన్ని ప్రసాదించారన్నారు. ఈ సభలో ఎన్ కృష్ణ, ఎం జాకాబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి, కొమ్మూరి సీతా రామాంజనేయులు తదితరులు దేవులపల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## ప్రతి డ్వాక్రా మహిళ ఆర్థికాభివృద్ధి సాధించాలి



కర్లపాలెం,మేజర్‌న్యూస్: ప్రతి డ్వాక్రా మహిళ ఆర్థికాభివృద్ధి సాధించాలని బాపట్ల క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్ ఉసురుపాటి సుబ్బారావు అన్నారు.కర్లపాలెం మండల సమైక్య కార్యాలయంలో సమైక్య సెక్రటరీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న డ్వాక్రా గ్రూపు మహిళలందరూ జీవనోపాదులపై అవగాహన కలిగి ఆర్థికంగా నిలదొక్కుకొని కుటుంబాలను లక్ష రూపాయలు మించే విధంగా ఎదగాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పాన్ని నిజం చేసేలా ప్రతి ఒక మహిళ ఏదో విధమైనటువంటి జీవనోపాధిని ఏర్పాటు చేసుకోవాలని అందు నిమిత్తం మన మండలం నుండి గోదావరి జిల్లా నుండి 18 పాడి గేదెలను కొనుగోలు చేసుకుని రావడం జరిగిందని వారందరికీ కూడా లోన్స్ కూడా మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వై .ఎస్.ఆర్ ఆసరా ,అమ్మఒడి,సున్నా వడ్డీ,లాంటి పథకాలతో పాటు ఎస్ జి ఎస్ వై, ,శ్రీనిధి సీ. సీ. ఎల్ ,లాంటి రుణ నవసతి కి తోడుగా బ్యాంకు రుణం 20 లక్ష రూపాయలు కు పెంచటం జరిగిందన్నారు. ఈ అవకాశాలు వినియోగించుకుని ప్రతి ఒక్క మహిళ కిరాణా షాపులు కానీ పూల వ్యాపారంగాని పళ్ళ వ్యాపారం గాని లేదంటే ప్రభుత్వం ద్వారా ఇవ్వబడుతున్న కుట్టు మిషన్లు కానీ ఏదో ఒక జీవనోపాధి కార్యక్రమాన్ని ప్రతి మహిళ ఏర్పరచుకుని సుస్థిరమైనటువంటి అభివృద్ధి చెందాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం శ్రీనివాసులురెడ్డి ,మండల సమైక్య ఉపాధ్యక్షురాలు శివలీల సి.సి లు ఎస్. పూర్ణచంద్రరావుకే. శివకోటేశ్వరరావు అకౌంటెంట్ ఎం .లక్ష్మి అలాగే 33 గ్రామ సమాఖ్యల అధ్యక్షులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాలకు పాలకవర్గాల ఎన్నికలు జరపాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: చేనేత సహకార సంఘాలకు తక్షణమే పాలకవర్గ ఎన్నికలను నిర్వహించి సహకార సంఘాల మనుగడను పరిరక్షించి, కార్మికుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని దస్తకార్ ఆంధ్ర మార్కెటింగ్ అసోసియేషన్ ప్రతినిధి బి.శ్యామసుందరి అన్నారు.స్థానిక రైలు పేట చేనేత సహకార సంఘం భవనంలో శనివారం సహకార సంఘాల భవిష్యత్ అను అంశంపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సమావేశానికి రైలు పేట చేనేత సహకార సంఘం మేనేజర్ బట్టు. రామా రావు(రాము)అధ్యక్షత వహించారు.శ్యామసుందరి మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఉపాధి అవకాశా లను కల్పించుటకు ఏర్పాటు చేసిన సహకార సంఘా లకు గత ఐదు సంవత్సరాలుగా ఎన్నికలు జరగక పోవడంతో వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.చేనేత కార్మికులు, వినియోగ దారులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు వస్త్రాలను తయారు చేస్తూ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పర్చుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలలో పాలకవర్గాల లేక పోవడంతో సహకార సంఘాలు సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమి ట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి ఆయా సంఘాలలో ఉన్న వస్త్రనిల్వలను ఆప్కోద్వారా కొనుగోళ్ళు చేసి బకా యిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.సహకార సం ఘాలకు సంవత్సరాల తరబడి ప్రభుత్వం చెల్లించాల్సిన యారన్ సబ్సిడీ,థ్రిఫ్ట్ ఫండ్, పావలా వడ్డీ,రిబేట్ బకాయలను తక్షణమే విడుదల చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న చేనేత బోగస్ సం ఘాలను నియంత్రించేందుకు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మికులు సమా వేశం దృష్టికి తీసుకు రావడం జరిగింది.ఈ సమా వేశంలో దస్తకార్ ఆంధ్ర మార్కెటింగ్ అసోసియేషన్ ప్రతినిధి జి. రవీందర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఎ.పి. చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు మురు గుడు సత్యానారాయణ,చేనేత ప్రతినిధులు పడవల సుబ్బారావు, శ్రీరంగం పాల్గొన్నారు.

## ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: ముద్రణ యంత్ర సృష్టి కర్త జోహాన్స్ గూటెన్ బర్గ్ జయంతి సందర్భంగా ప్రింటర్స్ డే వేడుకలు ఘనంగా శనివారం స్థానిక భావనారాయణ స్వామి ప్రక్కన ప్రింటర్స్ బజారు నందు ప్రింటింగ్ యజమానులు, కార్మి కులు కలిసి జోహాన్స్ గూటెన్ బర్గ్ చిత్రపటానికి పూల మాలలు, పూలు సమర్పించి నివాళులు అర్పించారు. గత 30 సంవత్సరములుగా ప్రింటర్స్ డే వేడుకలు ప్రింటర్స్ షాపు ల ముందర రోడ్లపై చేసుకోవడం జరుగుతున్నది. ప్రింటర్స్ అందరికీ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ కోసం కోన రఘుపతి కి వినతిపత్రం సమర్పించడమైనది. రఘు పతి విన్నపానికి సహకరించి తన వంతు సహకారం చేయుటకు సమ్మతించారు. తదుపరి మునిసిపల్ కమిషనర్ ని కలసి వినతి పత్రం సమర్పించారు. ప్రింటర్స్ ప్రెసిడెంట్ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రింటింగ్ పరిశ్రమ లేనిదే మనిషి జీవనగమనం సాధ్యపడదని, తోటి ప్రింటింగ్ యజమానులకు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రెసిడెంట్ కే శ్రీనివాసరావు, సెక్రెటరీ నల్లమోతు దయా శీలం (చిన్ని) , ట్రెజరర్ జల్లూరి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ సుబ్బరామయ్య, వైస్ ప్రెసిడెంట్ ఫణి రాజ శయన్, సభ్యులు ఆర్కె గోపాలు, శ్రీనివాసరావు, రాము, చిన్ని, సాంబయ్య, ప్రసాద్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండలం పరిధిలోని ఎన్ హెచ్ 216 పై భటిప్రోలు వేమవరం క్రాస్ రోడ్డు వద్ద ఏపీ 09సీఎం 919 మోటార్ సైకిల్ పై వెళుతున్న వ్యక్తిని కారు ఢీ కొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. కర్లపాలెం మండలం బోలాయపాలెం గ్రామానికి చెందిన మన్యం గోపిరత్నం(32)తండ్రి వెంకటేశ్వరరావు,సదరు వ్యక్తి భట్టిప్రోలు నుండి కోనేటిపురం వెళుతుండగా,ఏ పి18 యఫ్ జి 0788 నంబర్ గల కారు చెరుకుపల్లి వైపు నుండి రేపల్లె వైపు వెళుతూ మోటార్ సైకిల్ ని ఢీ కొట్టడంతో మన్యం గోపిరత్నం కు కుడి కాలుకు తీవ్ర గాయమైనట్లు ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు.బాధితుణ్ణి చికిత్స నిమిత్తం 108 వాహనంలో రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు పంపినట్లు ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వం పతనం ప్రారంభమైంది



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అరాచక పరిపాలన కొనసాగిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి కాలం దగ్గర పడిందని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు కొలసాని రాము అన్నారు శనివారం రేపల్లె మండలం మృత్యుంజయ పాలెం లో ఏర్పాటు చేసిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం జనసేన సంయుక్తంగా రూపొందించిన మినీ మేనిఫెస్టోను అందులోని పథకాలను వివరించారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి తూతూ మంత్రంగా వాలంటరీ ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు అభివృద్ధికి రాష్ట్రాన్ని దూరం చేశారని గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు రానున్న ఎన్నికలలో తెలుగుదేశం జనసేన సంయుక్త ప్రభుత్వాన్నికి మద్దతు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని రాము కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, రేపల్లె తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రేపల్లె రామాంజనేయులు, రేపల్లె మండల తెలుగు యువత అధ్యక్షులు కమతం శివ, గుర్రం మురహరి రావు, గంగడిపాలెం మాజీ సర్పంచ్ చిప్పల పార్థసారధి, బాలాజీ, నాగరాజు, పిచ్చయ్య, రవీంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణం



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులో దొంతులమ్మ దేవస్థానం నందు మాఘ పౌర్ణమి సందర్భంగా ఆర్ఎంపి వైద్యులు చెంచులు ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవము కన్నుల పండుగా జరిగింది. మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా వైభవంగా జరిగింది. పూజ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి ఏ.ఎం.సి డైరెక్టర్ బొట్టు శీను, విజేత ఐఐటి అండ్ నీట్ అకాడమీ డైరెక్టర్ పసుపులేటి అరుణోధర్, మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్.ఎన్.రసూల్, ఆర్యవైశ్య నాయకులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, అద్దంకి రంగబాబు, చెరుకూరి వెంకటనారాయణ( ఎల్.ఐ.సి ) అద్దంకి రంగయ్య( టీచర్)లు స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన కమిటీ సభ్యులు అతిథులను శాలువాలతో సత్కరించారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పోలీసు అధికారులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు సమీపంలో నున్న పేస్, రైజ్ కళాశాలలో నేడు ఉదయం జరుగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు ఎస్సై ఏ.నాగేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ రంగనాదు ఫేస్, రైజ్ కళాశాలల ప్రధాన నిర్వహకులను అడిగి పరీక్షా కేంద్రాలలో ఉండవలసిన వసతులు గురించి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాలలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రూప్-2 పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో బయట వ్యక్తులను లోపలకి అనుమతించరాదని తెలిపారు. పరీక్ష రాసే ప్రతి విద్యార్థి ఎవరు ఆలస్యంగా రాకుండా సమయానికి ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సిఐ రంగనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ఎస్సై ఏ.నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డి.ఎస్.పి సుందర్రావును కలిసిన శాసనాల



మార్కాపురం, మేజర్‌న్యూస్: డి.ఎస్.పి ఎం.బాల సుందర్రావును శనివారం ఉదయం డిఎస్పీ కార్యాలయంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, అలాగే ఇటివల కాలంలో సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చోరీలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని డీఎస్పీని అయన కోరారు. అలాగే అలాగే త్వరలో జరగనున్న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరిపేందుకు కృషి చేయాలని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం డిఎస్పీ యమ్.బాల సుందర రావును కోరారు.

## ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టిడిపిలో చేరిక



టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో జరుగుమల్లి మండలానికి చెందిన మల్లవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వావిలేటిపాడు వైకాపా నుండి 20 కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే స్వామి గృహంలో ఎమ్మెల్యే స్వామి చేతుల మీదుగా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. జరుగుమల్లి మండలం టిడిపి అధ్యక్షులు పి.రవీంద్రబాబు, నాయకులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైకాపా కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నా రు.

## రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగింది



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గత ప్రభుత్వం తెలుగుదేశం హయాంలోని జరిగిందని మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు కారుమూరు జ్యోతి ఎస్ పాదం అన్నారు శనివారం బాబు శృతి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బేతపూడి పంచాయతీలో ప్రతి కుటుంబానికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వ అధికారులకు రాగానే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జ్యోతి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సహకారంతో గత ప్రభుత్వంలో సిసి రహదారుల నిర్మాణం చేపట్టామని అవి తప్పితే నూతనంగా ఏ గ్రామంలో కూడా రహదారుల నిర్మాణం జరగలేదని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అంటూ రాష్ట్ర ప్రజలను దగా చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో విజన్ కలిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుందామని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన సంయుక్త ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడి అభ్యర్థులు గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మోర్ల అంజయ్య, యర్రగళ్ల శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ వాక వెంకటేశ్వరరావు, పరుచూరి గోపాలకృష్ణ, పరుచూరి రాఘవ, బొర్రా వీరభద్రరావు, దావీదు, తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ గాలి సుబ్బారాయుడు సేవలు మరువలేనివి: డాక్టర్ శ్రీనివాస్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కామ్రేడ్ గాలి సుబ్బారాయుడు సేవలు మరువలేనివి వైపాలేం ఏరియా వైద్యశాల సూపర్డెంట్ శ్రీనివాసరావు అన్నారు. త్రిపురాంతకం మండలంలోని సీపీఐ కార్యాలయం వద్ద సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముందుగా కామ్రేడ్ గాలి సుబ్బారాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అందత్వ నివారణ సంస్థ ప్రపంచ ఆరోగ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటివైద్య శిబిరం. ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు,సీపీఐ నాయకులు డి.శ్రీనివాస్, చెన్నయ్య మాట్లాడుతూ కామ్రేడ్ కీర్తి శేషులు గాలి సుబ్బారాయుడు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. త్రిపురాంతకం మండలంలో చివరి భూములకు నీరు అందాలనే ద్రుఢ సంకల్పంతో ఉద్యమాన్ని కొనసాగించారు. శంకర్ కంటి వైద్య సిబ్బంది 100 కంటి వైద్య పరీక్షల కొరకు వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 50 మందికి శాస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు.వీరిని ఆదివారం శంకర్ కంటి ఆసుపత్రి కాకాని పంపి శాస్త్ర చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ నయీం బేగ్, డాక్టర్ భాస్కర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శులు విశ్వరూప చారి, నాగయ్య, పుర్ణకంటి తిరుమలయ్య, గాలి లక్ష్మి రాజ్యం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, శంకర్ కంటి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ఓటును చంద్రబాబుకు వేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా మొదటిసారి ఓటు హక్కును పొందిన యువత యువకులు రాష్ట్ర అభివృద్ధి కొరకు చంద్రబాబు నాయుడు కు ఓటు వేయాలని బాపట్ల పార్లమెంట్ తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు మొవ్వ శరత్ చంద్ర సూచించారు శనివారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రేపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి , యువత అందరూ ఓట్లు నమోదు చేసుకోవాలని అని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. విద్యార్థులు , యువత మ రాష్ట్రంలో ఎవరైనా ఓటు నమోదు చేసుకోకుంటే నమోదు చేయించుకోవాలని తెలియజేసారు. చంద్రబాబు తోనే ఈ రాష్ట్ర భవిష్యత్ బాగుపడుతుందని అందుకని చంద్రబాబు నాయుడు కు ఓటు వేయాలని కోరారు. ఈ దేశ పౌరుడిగా మిమ్మల్ని గుర్తించేది ఓటు హక్కు , ఆ ఓటు ఉంటేనే మీరు భారత దేశ పౌరుడు అవుతారని తెలిపారు. నేను తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, కార్యకర్తగా చెప్తున్నా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఈ రాష్ట్రము బాగుపడుతుందని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే యువకులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు అనంతపురం కి కియా పరిశ్రమ రావడం వళ్ళ, భూమి విలువ పెరిగింది, ఉద్యోగఅవకాశాలు వచ్చాయని గుర్తు చేశారు. ఈ భారత దేశంలో కులాలు మతాలు ఆర్థికపరమైన టువంటి అసమానతలు పేదరికము, దళితులు, పారిశ్రామికవేత్తలు ఉన్నత విద్యావంతులు, లేదా ఇలా అనేక రకమైనటువంటి సామరస్యాలు ఉన్నప్పటికీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో భారత దేశ పౌరుడు అయితే చాలు ఓటు హక్కు ఉంటుంది వాటికి వందల వేల కోట్లు ఉన్నవాడు ఒక్కడే, ఒక రూపాయి లేనివాడు ఒక్కడే అని చెప్పేసి మనందరికీ సమాజంలో కులాలు మతాలు వర్గాలు ఆర్థికపరమైనటువంటి వ్యత్యాషాలు అన్ని ఉంటాయి కానీ పోలింగ్ బూత్ దగ్గర అందరూ సమానులే అన్నారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి కూటమి లో భాగంగా గెలిచాక 20 లక్షల ఉద్యోగాలు రూపకల్పనకు సిద్ధం చేసారని అన్నారు. ఈ కార్యక్రమం లో జీవి.నాగేశ్వరరావు, టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ గురిందపల్లి రామారావు, కొసరాజు పృథ్వీ,యరగళ్ళ ధర్మతేజ,దాసరి సాయితేజ,వీరంకి సుధీర్,బొర్రా సూర్యరాజ్,పి.లక్ష్మినరసమ్మ,యలవర్తి లక్ష్మి,ఫద్దెల సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## పురిల్లు దగ్ధం 20 వేలు నష్టం



కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం పంచాయతీలోని లంక కాల్వ కట్టపై ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి 20 వేలు ఆస్తి నష్టం జరిగింది. బాధితులు గోసాని సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం తుంగభద్ర కాల్వలో చేపల వేట ముగించుకొని నిద్రిస్తుండగా శుక్రవారం రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో ఒక్కసారిగా మంటలు గృహం నుంచి చెలరేగడంతో చుట్టుపక్కల వారు చూసి మంటలను అర్పివేశారు.ఈ ప్రమాదంలో దుస్తులు ,వలలు ,వంట సామగ్రి ,గృహోపక రణాలు కాలిపోయి 20 వేలు నష్టం వాటిల్లిందని గోసాని సాంబయ్య తెలిపారు.

## పది కుటుంబాలు టిడిపిలో చేరిక



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సోమరాజు పల్లి పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన పది కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బొడ్డు నాగరాజు, దగ్గు మాటి వేణు, బొడ్డు బంగారమ్మ, కనిగంటి మస్తానమ్మ, అల్లరి నరేష్, బొడ్డు స్వాతి, గౌతమ్ వీరికి చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మించల బ్రహ్మయ్య, బ్రహ్మానందం, బాలకోటయ్య పాల్గొన్నారు.

## ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని శనివారం ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ నందు కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నందు అలాగే పెద్దారవీడు కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నందు ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్నటువంటి విద్యార్థినిలకు ఎగ్జామ్ పాడ్స్ ఎర్రగొండపాలెంలో ఉన్న విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ అండ్ పౌండర్ సంద్రపాటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ పాడ్స్ పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ పల్లెబోయిన లాలయ్య, దోర్నాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ ఎల్.శిరీష, పెద్దారవీడు కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ గుంటు ఫీబే, ముఖ్య అథిదులుగా ఎనిబెర జోహార్ బాబు, చాట్ల గంగయ్య పాల్గొనడం జరిగినది.

# గుంటూరు శంకర్ నేత్ర వైద్యశాల ఉచిత వైద్య శిబిరం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం సిపిఐ కార్యాలయ ఆవరణలో గుంటూరు శంకర్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు శనివారం జరిగాయి. ప్రతి మనిషికి కంటిచూపు సక్రమంగా కనిపించకపోతే మానవ జీవితం చీకటి జీవితం అయిపోతుందన్న భావానికి లోనవుతారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని శంకర్ నేత్ర వైద్యశాల గుంటూరు వారు స్థానిక దివంగత సిపిఐ నాయకుడు గాలి సుబ్బరాయుడు వర్ధంతి సందర్భంగా సిపిఐ నాయకుల సహకారంతో మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలోగల గ్రామాల ప్రజలకు ఉచితంగా నేత్ర పరీక్షలు చేసి కంటిలో శుక్ల ముదిరి కంటి చూపు తగ్గిన వారికి ఉచితంగా శంకర్ నేత్రవైద్యాల వైద్య బృందం సుమారు వందమందికి పైగా శనివారం నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి శుక్లం ముదిరిన వారికి ఉచితంగా ఆపరేషన్ చేసేందుకు వైద్యశాలవారే త్రిపురాంతకం నుండి గుంటూరుకు ఉచితంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ఆపరేషన్ చేసిన తర్వాత త్రిపురాంతకం చేరుస్తారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిఎర్రగొండపాలెం స్థానిక సిపిఐ నాయకులు టి.చెన్నయ్య, డి.శ్రీనివాస్ త్రిపురాంతకం సిపిఐ కార్యదర్శి బాణాల రామయ్య, మండల కోఆప్షన్ నెంబర్ ఎస్ఎం తదితర నాయకుల సహకారంతో స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ వి.జయభాస్కర్ రెడ్డిలు కూడా ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. శంకర్ నేత్ర వైద్యశాల గుంటూరు వారు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ రుతిజలు వచ్చిన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్య పరీక్షలకు వచ్చిన వారికి సిపిఐ నాయకులు పేషెంట్లకు భోజనం సదుపాయం కల్పించారు.

# క్షత్రియ స్థాయి బలోపేతం



బాపట్ల, మేజర్‌న్యూస్: బలమైన ఓటు బ్యాంకు లేకపోయినా క్షత్రియ సామాజిక వర్గానికి బాపట్ల నియోజకవర్గంలో అత్యధిక ప్రాధాన్యత లభిస్తూ వస్తోంది.నియోజకవర్గంలో క్షత్రియ సామాజిక వర్గానికి తెలుగుదేశం పార్టీలోనే అగ్ర తాంబూలం లభించింది. ఈ నియోజకవర్గ నుండి ఐదు సార్లు ఆ సామాజిక వర్గానికి పోటీ చేసే అవకాశం దక్కింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత నుండి ఇప్పటివరకు పరిశీలిస్తే పదిసార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అందులో ఐదు సార్లు క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లభించింది. ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన చంపాటి విజయరామరాజు ఈ నియోజకవర్గ నుండి తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత తొలి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1989లో బుద్దాం గ్రామానికి చెందిన పెనుమత్స అచ్యుతరామరాజుకు తెలుగుదేశం పార్టీ టికెట్ కేటాయించింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చీరాల గోవర్ధన్ రెడ్డి విజయం సాధించారు. 1999 లో ఖాజీపాలెం కు చెందిన మంతెన అనంత వర్మ కు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. ఆ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. తర్వాత రెండోసారి తిరిగి టికెట్ కేటాయించినప్పటికీ ఆయన గెలవలేదు. అప్పటినుండి రెండు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి బాపట్ల ప్రజలు విరామం ప్రకటించారు. తాజాగా 2024 ఎన్నికల్లో క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన వేగేశన నరేంద్ర వర్మ కు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించారు. నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీలోనే క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లభించినప్పటికీ రెండుసార్లు విజయం సాధించారు. మిగిలిన రెండుసార్లు ఓటమి చెందారు. తాజాగా నరేంద్ర వర్మకు ఆ సామాజిక వర్గం నుండి అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఐదు సార్లుగా బాపట్ల నియోజకవర్గ నుండి ఆ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం దక్కింది..

# ప్రజల ముంగిట పాలనకే సచివాలయ వ్యవస్థ: మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజల ముంగిట పాలన కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని కొట్ల బజార్ సచివాలయం నందు సచివాలయం వార్డు వాలంటీర్స్‌కు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం రావాలంటే వాలంటీర్లు వ్యవస్థ తీసుకురావాలనే ధృఢ సంకల్పంతో జగనన్న తీసుకొని రావడం జరిగిందన్నారు. కరోనా కలవరపెట్టినా పండగైనా, సెలవైనా తెలవారకముందే ఠంఛన్ గా పింఛన్లు అందించారన్నారు. వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ వాలంటీర్స్ జగనన్న ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి వివక్షకు తావులేకుండా నిస్వార్థ సేవా సైనికులైన వాలంటీర్లను అభినందిస్తూ నిరంతరం వారు సేవలు కొనసాగించేలా ప్రోత్సహిస్తూ చిరు సత్కారం చేయడం జరుగుతుందన్నారు. పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్స్ వ్యవస్థను ప్రవేశ పెట్టి ప్రజలకు మెరుగైన సేవలతో పాటు వాలంటీర్లు పింఛన్లతో పాటు రేషన్ డెలివరీ, బియ్యం కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఇళ్ళ పట్టాలతో సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులందరికీ గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో నిర్దిష్ట కాల పరిమితిలో అందేందుకు సహాయ పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్లు దేవకీ రాజీవ్, పి.దీప, ఎస్.సతీష్, రామనబోయిన శ్రీనివాస్, లక్ష్మీ మోహన్, మేనేజర్ ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు భట్టిప్రోలు అద్దేపల్లి ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ పార్వతి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. శనివారం శ్రీ పార్వతి అమ్మవారి జన్మ దినోత్సవ సందర్భంగా స్థానిక శ్రీ వాసవి కన్య పరమేశ్వరి దేవస్థానము నందు ప్రతిష్టించబడిన శ్రీ పార్వతి అమ్మవారికి ఉదయం మహిళలచే బిందుతీర్థం అనంతరం అమ్మవారికి అభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా పర్యవేక్షించారు. ప్రతి సంవత్సరము మాఘ పౌర్ణమి రోజున 108 మంది మహిళలచే సామూహిక సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన మహిళ కమిటీ వారిచే మణిద్వీప వర్ణన పారాయణం,అనంతరం శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ నగరేశ్వరస్వామి వారలకు ఆలయ ఉత్సవం నిర్వహించారు.ఈ పవిత్ర పూజా కార్యక్రమంలో భక్తులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఆదిపరాశక్తి శ్రీ పార్వతి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షములు పొందుతారని వారు తెలిపారు.మహిళా భక్తులచే సామూహిక లక్ష వత్తుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వల్లూరి చరణ్ సాయి శర్మ,భట్టిప్రోలు అద్దేపల్లి మహిళా సంఘం గౌరవ అధ్యక్షులు తూనుగుంట్ల లక్ష్మీపార్వతి,మహిళా సంఘం అధ్యక్షురాలు తూనుగుంట్ల నాగ సుధారాణి, ఎండూరి సూర్యప్రభ,బొమ్మిశెట్టి శ్రీవాణి,మాటూరు గృహలక్ష్మి,తూనుగుంట్ల హారిక,పాలకుర్తి నిర్మల,శిరం మాధురి,కోట లలిత,కోట సంధ్యారాణి మాటూరి లక్ష్మి సుజాత,తూనుగుంట్ల రోజారాణి తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

# చిన్న చిన్న సమస్యలను గ్రామాలలోనే పరిష్కరించుకోవాలి: జడ్జీలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : చిన్న చిన్న సమస్యలను గ్రామాలలోనే పరిష్కరించుకోవాలనీ రేపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ జగదీష్ కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ రూప శ్రీ అన్నారు.శనివారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో మండల న్యాయ సేవాధికార సంస్థ రేపల్లె వారి ఆధ్వర్యంలో నిజాంపట్నం ఎస్ఐ జి.శ్రీనివాసరావు అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయం ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు.చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని చెప్పారు.రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు.ప్రతి ఒక్కరికీ చట్టాల గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు తొందరపడి వివాదాలు పెట్టుకోవద్దన్నారు.ఆ సమస్యలను పెద్దది చేసుకొని కోర్టుల చుట్టూ తిరిగి నగదును అలాగే విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని హితవు పలికారు.వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి నడపరాదని, వెహికల్ లైసెన్సులు తప్పనిసరిగా పొంది ఉండాలన్నారు. భూములు కొనుగోలు అమ్మకాలు చేసుకునేటప్పుడు అగ్రిమెంట్లు వ్రాయించుకుంటే అవి చెల్లవని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే భూముల వివరాలను రెవిన్యూ రికార్డులో నమోదు చేసుకోవాలని సూచించారు.నగదును అప్పుగా తీసుకున్నపుడు ఖాళీ ప్రాంసరీ నోటు పై సంతకాలు చేయొద్దని ఈ విషయంలో తొందరపాటు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.న్యాయంగా ఉన్న వారు కోర్టును ఆశ్రయిస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు.సమస్యను పోలీస్ స్టేషన్‌లో పట్టించుకోకపోతే పరిష్కారానికి కోర్టుకు ఎప్పుడైనా రావచ్చని సూచించారు.యువత చెడు మార్గంలో వెళ్లకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.పోక్సో చట్టం గురించి అలాగే వాటి శిక్షల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఢిల్లీలో రైతులు చేస్తున్న న్యాయమైన డిమాం డ్లను సానుకూలంగా స్పందించి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి బేషజాలకు పోకుండా రైతులకు న్యాయం చేయాలని, రైతు ఉద్యమంపై భాష్ప వాయువులు ఫిరంగులు లాటి చార్జీలు, రబ్బర్ బుల్లె ట్లు పొగ బాంబులు లాంటివి ప్రయోగించకుండా మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకొని రైతులు అడిగే డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తన్నీరు. ఈ కార్యక్రమంలో గుదే రాజారావు, కొచ్చెర వినయ్, పరె కోటయ్య, జేబీ శ్రీధర్, బత్తుల గని పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా బిఎన్ విజయ్ కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గం టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్‌ను టిడిపి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు టిడిపి కార్యాలయంలో పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి విజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## నరేంద్ర వర్మకు శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ వేణుగోపాల్ రెడ్డి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం తెలు గుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మను ప్రకటిం చడంతో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణలు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించే దిశగా మా వంతు శక్తి వంచన లేకుండా పని చేస్తామని తెలియజేశారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో వై భూపతిరావు, నక్కల వెంకటస్వామి ,పిట్ల వసంతరెడ్డి ,షేక్ బాజి ,ఉప సర్పంచ్ పఠాన్ ,దాస్ ,కట్టా సుజాత ,బొద్దుకూరి విజయ ,కుంచాల నాగిరెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి ,జనసేన నాయకులు శ్రీకృష్ణ ,చిలకల సురేంద్ర తదితరులు ఉన్నారు.

## దశదినఖర్మలో తాటిపర్తి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లిలో గ్రామానికి చెందిన పులి పుష్పావతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు శనివారం జరుగుమల్లిలో దశాదిశా కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ పులి పుష్పావతికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈయన వెంట మండల వైస్ ఎంపీపీ పులిబిక్షాలు ఉన్నారు. ఈ క్రమంలో మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన దుంప అనిల్ కుమార్ రెడ్డిని ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్, దుంప అనిల్ కుమార్ రెడ్డిని ఆప్యాయతంగా పలకరించారు. పార్టీ కోసం పనిచేసే ఈ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ప్రస్తుతం మంత్రి ఆదిమూలపు సురేష్ బాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

## వైభవంగా దేవతామూర్తుల ప్రతిష్ట

-వైభవంగాశ్రీ సీతారామ కళ్యాణం.



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామంలో శ్రీ సీతారామాలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో దేవతా మూర్తుల ప్రతిష్ట శనివారం తెల్లవారుజామున గం 3.25 లకు అంగరంగ వైభవంగా జరిగిం ది.ఉదయం10.30గంటల నుండివైభవంగా,కన్నుల పండువగ శ్రీ సీతారామ కళ్యాణం జరి పించారు. దేవతామూర్తుల ప్రతిష్ట,స్వామి వారి కళ్యాణాన్ని అయిలావజ్జుల రామకృష్ణ శాస్త్రి, నాగరాజశర్మ, శివకుమార్ శాస్త్రి లు శాస్త్రోక్తంగా జరిపించారు.పూజా కార్యక్రమాలలో కుందేటి కృష్ణార్జునరావు,కుందేటి నరసింహారావు,కుందేటి ఆంజనేయులు దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలను కుందేటి శ్రీనివాసరావు కుందేటి రమేష్,కుందేటి శ్రీమన్నారాయణ తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# అధికారులకు కనిపించని జగన్ రెడ్డి ఇసుక దందా

అద్దంకి, మేజర్ న్యూస్: జగన్ రెడ్డి ఇసుక దందా జిల్లా కలెక్టర్లకు అధికారుల కళ్ళకు కనిపించడం లేదనీ, కేంద్ర పర్యావరణ శాఖ నివేదికపై ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారంటూ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటన ద్వారా అధికారులను సూటిగా ప్రశ్నించారు. కేంద్ర పర్యావరణ శాఖ ఎన్ డి టి కి కనిపించని ఇసుక దోపిడీ రాష్ట్రంలోనీ కలెక్టర్లకు కనిపించకపోవడం బాధాకరమన్నారు. ఇసుక తవ్వకాల్లో పెద్ద ఎత్తున ఉల్లంఘనలు జరుగుతున్నాయని రాష్ట్రస్థాయి



పర్యావరణ ప్రభావం మదింపు సంస్థ గత సంవత్సరం ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు ఇసుక తవ్వకాలకు కొత్తగా పర్యావరణ అనుమతులు జారీ చేయలేదని స్పష్టం చేసినా వైకాపా ఇసుకాసురులు అడ్డగోలుగా అక్రమ రవాణా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ యంత్రాలతో 24 గంటలు తవ్వేస్తూ ఒకే రీచ్ నుంచి 1000 నుంచి 2 వేల టన్నుల ఇసుక తరలిస్తున్నారని అన్నారు. బిల్లులు చేతిరాతతో ఇస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఆ ప్రదేశంలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయలేదని రాష్ట్రంలో ఉన్న రీచ్ ల వివరాలు అడిగితే గనుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్రంలోని వాగులు, వంకలు నదులలో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోనట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అక్రమ ఇసుకలో దోచుకున్న సొమ్ముతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని జగన్మోహన్ రెడ్డి కుట్రలకు పాల్పడుతున్నారని జగన్ అవినీతికి సహకరిస్తున్న వారిపై కూడా తాము తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నూతన ఇసుక విధానం తీసుకొస్తామని చెప్పిన జగన్ ఆరు నెలల పాటు ఇసుక రవాణా నిలిపివేయడంతో దాదాపు 130 మంది కార్మికులు బలైపోయారని అన్నారు. వైసిపి ఇసుక దోపిడీ కారణంగా అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 45 మంది జల సమాధి అయ్యారని ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్ కు శిరోముండలం చేశారని అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు పరివాహక గ్రామాలైన తమ్మవరం, మనికేశ్వరం, అన్నమునమూరు గ్రామాలలో స్థానిక వైకాపా నేతలు ఇష్టారీతిన పగటి పూటే యదేచగా ఇసుకను తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిమ్మాయపాలెం వంతెన స్తంభాల సమీపంలో ఇసుకను తోడేస్తుండటంతో దాదాపుగా నాలుగు దశాబ్దాల కాలం నాటి వంతెన కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. అధికారులు వారి విధులను బాధ్యతను విస్మరించటం తగదని హితవు పలికారు. గతంలో అధికార పార్టీ నేతల అవినీతికి బాసటగా నిలిచిన అనేకమంది అధికారులు నేడు జైలుకు వెళ్లారని రాబోయే రోజుల్లో జగన్ అవినీతికి సహకరించిన ప్రతి అధికారి జైలుకు పోవడం ఖాయం అన్నారు. వైసిపి అవినీతి అరాచక పాలనను సాగనంపేందుకు టిడిపి కార్యకర్తలతో పాటు ప్రజలు ఎదురుచూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తెదేపా జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధికంగా మెజార్టీతో గెలిపిస్తాం




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మొదటి విడతలో కనిగిరి నియోజకవర్గానికి డా.ఉగ్ర నరసింహ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిం చటం పట్ల వెలిగండ్ల మండల తెలుగుదేశం పార్టీ తరుపున అభినందనలు తెలియచేశారు. శనివారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేఖర్లతో నియోజకవర్గ తెదేపా నాయకుడు శ్యామల కాసిరెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రజలపై నమ్మకంతో మొదటి విడతలోనే ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసిన ఉగ్రన్నకి అత్యధిక మెజారిటీని తీసుకొస్తామని ఆదినాయకత్వ నమ్మకంను నిలుపుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, వెలిగిండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకళ వెంకటేశ్వర్లు రెడ్డి, నాయకులు ముక్కు కోటిరెడ్డి, తిరుపతయ్య, మోటుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గుంటక నాగార్జున రెడ్డి, వెన్నా సుధాకర్ రెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు ఎంఎం కొండయ్య హాజరు

చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య వివాహ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. స్థానిక 22వ



వార్డు టిడిపి అధ్యక్షుడు దేవరాజు గుట్ట శ్రీనివాసులు కుమారుడు వివాహ వేడుక శుక్రవారం నిర్వ హించగా ఎంఎం కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య నూతన వధూవరులైన వెంకట నాగశివకృష్ణ–లక్ష్మీదేవిలకు అంక్షింతలు వేసి, తన అమూల్యమైన ఆశీర్వచనాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, శ్రీనివాసులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఘనంగా కాలేజీ శత వార్షికోత్సవం




చీరాల, మేజర్‌న్యూస్: సెయింట్ మార్క్స్ లూథరన్ కలేజీ శత వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారని సెక్రటేరియట్ ఫైనాన్సు డిపార్ట్‌మెంట్ అధికారి షాలోమ్ రాజ్ అన్నారు. స్థానిక సెయింటాన్స్ కళాశాలలో శుక్రవారం శత వార్షికోత్సవ వేడుకలు నిర్వహించగా ముఖ్య అతిధిగా షాలోమ్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా షాలోమ్ రాజ్ మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిషత్తు ఉంటుందని గుర్తు చేశారు. చదువు ప్రతి మనిషి తలరాతను మార్చేస్తుందని, కటిక పేదవారు ఎంతో మంది ఉన్నత భవిషత్తును అందుకున్నారని గుర్తు చేశారు. చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకుని అందుకు తగిన కృషి చేయాలని సూచించారు. ముందుగా షాలోమ్‌రాజ్‌ను కళాశాల బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, జైసిలేరావు, పుష్పరాజ్, సిపోరా, లక్ష్మయ్య తదితరులున్నారు.

# కనిగిరి టిడిపి అభ్యర్థిగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**- పాలకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తా : డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి - బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్న టీడీపి శ్రేణులు**







కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం టీడీపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని టీడీపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రకటిం చారు. ఈ సంధర్భంగా టీడీపి శ్రేణులు కనిగిరి పట్టణంలో బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. టీడీపి శ్రేణులు ఉగ్ర నరసింహా ఒడ్డిని కలిసి మహిళలు హారతులు ఇవ్వడంతో పాటు నాయకులు కార్యకర్తలు కలిసి అభినందనలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజలకు సేవ చేసుకునేందుకు చంద్ర బాబు నాయుడు ఇచ్చిన అవకాశంగా తీసుకుని పాలకుడిగా కాకుండా సేవకుడిగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ కనిగిరి అభ్యర్థిగా మొదటి జాబితాలో ప్రకటించడం పట్ల టీడీపి శ్రేణులతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి జాబితాలో తన పేరు ప్రకటిస్తారని అనుకోలేదని అన్నారు. మొదటి జాబితాలో ప్రకటించినందుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, జనసేన అధ్య క్షుడు పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ నాలుగున్నరేళ్లుగా పార్టీ కోసం కష్టపడి కనిగిరి నియోజకవర్గంను అన్ని విధాలా మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేసినందుకు తెలుగుదేశం పార్టీ కేడర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ 50 రోజులు కష్టపడి తెలుగుదేశం జండా ఎగురవేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి ,యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, హను మంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు ఎస్.తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, నాయకులు వివిఆర్ మనోహం రావు, బోయళ్ళ నారాయణరెడ్డి, గుడిపాటి ఖాదర్, షేక్ అహ్మద్, బుల్లా బాలబాబు, చింతలపూడి తిరుపాలు, అచ్చాల రవి, షేక్ షరీఫ్, బారా ఇమామ్, జక్రయ్య, కోటా సురేష్, కరణం అరుణ, తులసి, పార్వతి పాల్గొన్నారు.

# పరీక్షలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

## సీనియర్ సివిల్ జడ్జి బాబూ నాయక్

అద్దంకి, మేజర్ న్యూస్: పరీక్షలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని సీనియర్ సివిల్ జడ్జి బాబూ నాయక్ అన్నారు. పట్టణంలోని బీసీ కళాశాల బాలుర వసతి గృహాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.




వసతి గృహం లోని విద్యార్థులకు అందుతున్న వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులకు అన్ని రకాల వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకొని చదువులో రాణించాలన్నారు. ఎదుటివారిని ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడిన, చూసిన నేరముగానే పరిగణించాల్సి వస్తుందన్నారు. పెద్దల సలహాలు సూచనలను పాటిస్తూ చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కరి రామకృష్ణారావు, హాస్టల్ వార్డెన్ వెంకటరావు ఉన్నారు.

# ఉడుముల నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఏపిఐఐసి చైర్మన్, ఎమ్మెల్యేలు

పొదిలి, మేజర్ న్యూస్ :స్థానిక వైఎస్సార్ రెడ్డి నగర్ లో శనివారం మాజీ చినారికట్ల సర్పంచ్ ఉడుముల గురువారెడ్డి నూతన గృహ ప్రవేశ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముఖ్య అతిథులు ఏపిఐఐసి చైర్మన్ జంకే వెంకట రెడ్డి ,





మార్కాపురం శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డి , గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కెవి రమణారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్లు గుజ్జుల రమణారెడ్డి, వై వెంకటేశ్వర్లు, ఉడుముల అశోక్ రెడ్డి,మర్రిపూడి, కొనకనమిట్ల ఎంపిపిలు వాకా వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు, మోర బోయిన మురళీకృష్ణయాదవ్, కొనకనమిట్ల మండల కన్వనర్ మోర శంకర్ రెడ్డి ,మాజీ జడ్పిటిసిలు వి సాయిరాజేశ్వరావు, మెట్టు వెంకట రెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి జి శ్రీనివాసులు, శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరి,మాజీ శివాలయం ఛైర్మన్ కంకణాల రమేష్, మండల కన్వినర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వినర్ షేక్ నూర్జహాన్ బేగం, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ, క్లాస్ ఓన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉడుముల పిచ్చిరెడ్డి వరలక్ష్మమ్మ,ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్,జిల్లా వైకాపా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబురెడ్డి, తాతా సత్యం, భూమా రమేష్,కొత్తరి శ్రీను,మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం షిరోజ్, రాష్ట్రరెడ్డి జేఏసి డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు అనికాళ్ళ ఈశ్వర రెడ్డి, ఛోటా ఖాశిం, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్,ముల్లా హసన్వలి, షేక్ నాయబా, ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, కొనగలమెట్ల మండల యూత్ తాతిరెడ్డి చలమా రెడ్డి, సచివాలయ కన్వీనర్ పెద్ద వెంకటరెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, యర్మారెడ్డి రాజశేఖరరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని అందరూ అధికారులో చిత్త శుద్ధితో పనిచేసి జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి అన్నారు. స్థానిక ఆర్అండ్‌బి అతిధి



గృహం లో శుక్రవారం అధికారులతో కరణం బలరాం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ మున్సిపాలిటీలో, పంచాయితీలలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలుతో పాటు తాగు నీటి సరఫరా పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, మున్సిపల్ డీఈ పి యేసయ్య, పంచాయితీరాజ్ డీఈ శేషయ్య, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ప్రజా పోరు యాత్రను విజయవంతం చేయండి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సమీపంలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బిజెపి ఓబిసి రాష్ట్ర నాయకులు రాజా శ్రీకాంత్ అధ్యక్షతన ప్రజాపోరు యాత్రపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతానికి తీవ్రని అన్యాయం చేసిన అధికార పార్టీ దురాగతాలను వెలికి తీసేందుకు బిజెపి ప్రారంభించిన ప్రజా పోరు యాత్రకు ప్రజలందరూ సహకరించి జయప్రదం చేయాలని




పిలుపునిచ్చారు. ముఖ్యంగా అధికార పార్టీ ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని, కేంద్రం అందించిన నిధులను ప్రజలకు చేరువు కాకుండా దుర్వినియోగం చేశారని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రజలు ప్రాంతీయ పార్టీలకు స్వస్తి చెప్పి కేంద్రంలో అధికారమున్న బిజెపి ప్రభుత్వానికి తోడుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మద్దెల లక్ష్మీదేవి, అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, ఓబీసీ మండల అధ్యక్షులు ఓర్సు వాసు, మండల జనరల్ సెక్రటరీ పోలిశెట్టి నాగార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్వీ రెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగనన్నను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే అన్నా

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులో అర్హులైన 25 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.



# సొంత నిధులతో ట్యాంకర్ ఏర్పాటు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఇళ్ళ చెరువు గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉండటంతో పాటు ప్రభుత్వం ఇటీవల ట్యాంకర్లు ఆపడంతో ప్రజలు చుక్కనీరు లేక అల్లాడిపోతున్నారని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ దుగ్గెంపూడి చెంచయ్య తన సొంత నిధులతో రోజుకు నాలుగు ట్యాంకర్ల నీరు అందిస్తున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోయినా ముందుకు వచ్చి దాహం తీర్చినందుకు ప్రజలు చెంచయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: బహిరంగ ప్రదేశాలలో పేకాట ఆడుతున్న ఐదుగురిని ఈపూరుపాలెం పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. మండలం లోని ఈపూరుపాలెం గ్రామ శివారుల్లో పేకాట ఆడుతున్న స్థావరాలపై శుక్రవారం పోలీసులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 5 గురు వ్యక్తులను ఈపూరుపాలెం పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న రూ. 42వేల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ పోలీస్ సిబ్బందిని అభినందించారు.



# తంగేడుమల్లిలో 'పల్లె పల్లెకు హనిమిరెడ్డి అన్న'

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని తంగేడిమల్లి గ్రామంలో " పల్లె పల్లెకు అనిమిరెడ్డి అన్న " కార్యక్రమాన్ని వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి వైసిపి ఇంచార్జ్పానేం అనిమిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిచేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు రానున్న కాలంలో వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని ప్రభుత్వ పథ కాలను ప్రతి ఒక్కరూ అంది



పుచ్చుకోవాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా గ్రామంలో వైసీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'సిద్ధం' సభా స్థలాన్ని పరిశీలించిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



అద్దంకి, మేజర్ న్యూస్: కొరిసపాడు మండలం గుడిపాడు సమీపంలో ఈనెల మూడవ తేదీన జరగనున్న సిద్ధం సభ స్థలాన్ని బాపట్ల, పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా



అక్కడికి వచ్చిన ఆయనను నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. నేషనల్ హైవే పై రాకపోకలకు, అదే విధంగా సభ వద్దకు వచ్చే పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి తోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి అధికా రులకు సూచిం



చారు. స్థానిక కొత్తపేట పంచాయితీ రాజ్ కార్యాలయం సమీపంలో జరుగు తున్న అభివృద్ధి పనులను కరణం బలరాం శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కరణం బలరాం అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేసి, వేగవంతంగా అభివృద్ధి పనులు పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బంది కల్గుకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ డీ శేషయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పాలపర్తి నాగేశ్వరరావు, పంచాయితీ సెక్రటరీ రమేష్ తదిత నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అన్నాను కలిసిన దివ్యాంగుల విభాగం జిల్లా నాయకులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా నాయకులు గిద్దలూరు శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబుని మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం మార్కాపురం జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో మార్కాపురం టౌన్ అధ్యక్షుడు నడికట్టు వెంకట రమణారెడ్డి అధ్యక్షతన మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. దివ్యాం గులకు ఏ సమస్య వచ్చినా తను అండగా ఉంటానని తెలిపారు.



అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వైఎస్సార్సీపీ దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి తన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం దివ్యాంగుల నాయకులను ఎమ్మెల్యే అన్నా రాంబాబు గారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం రూరల్ అధ్యక్షుడు లుంజల శేఖర్, టౌన్ ఉపాధ్యక్షులు సయ్యద్ రహమాన్, టౌన్ ప్రధాన కార్యదర్శి చముడురి సురేంద్ర, టౌన్ కార్యదర్శి విడుదల అశోక్, టౌన్ కోశాధికారి తుంబేటి వెంకటరమణ మార్కాపురం మండల కార్యదర్శి మహీన్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయంగా సర్వ భూపాలుని కళ్యాణం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం తర్లుపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు పర్యవేక్షణలో శనివారం ఉదయం స్వామి వారి కళ్యాణం మాఘమాస మఖా నక్షత్రం మిగులు కాలమందు ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి రమణాచార్యులు, యాజ్ఞికులు భార్గవరామాచార్యులు, వంశీకృష్ణాచార్యులు, సాయి మోహన్ వేద పండితుల మంత్రోత్సరణ నతో పండంటి వెన్నెలలో దేవతలు నిర్మించిన కళ్యాణ మండపంలో స్వామివారి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం మామిడాకుల తోరణాలు, అరటి పిలకల స్వాగతాలు, వేద పండితుల మంత్రావచనాలు, మంగళ వాయిద్యాలు నడుమ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తులను కనువిందు చేసే విధంగా పండితులు నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించటానికి సుధీర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కళ్యాణ



మహోత్సవం ఉభయ దాతలు ఆలయ ధర్మకర్తలు జవ్వాజి విజయభాస్కరరావు దంపతులు వ్యవహరించి కళ్యాణం నిర్వహించారు. స్వామి వారికీ పట్టు వస్త్రాలను తర్లుపాడు జడ్పిటిసి వెన్నా ఇందిరా హనుమా రెడ్డి, ఇండ్ల శేఖర్ రెడ్డి దంపతులు,తర్లుపాడు విఆర్ఓభాస్కర్ రెడ్డి స్వామి వారి కళ్యాణంకు ముత్యాల తలంబ్రాలు సిద్ధం శివకుమార్ దంపతులు, గోపు వెంకటయ్య దంపతులు అందజేశారు, కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు లడ్డు ప్రసాదాన్ని కొలగట్ల నారాయణరెడ్డి రిటైర్డ్ టీచర్ వారు అందజేశారు, అనంతరం అన్న ప్రసాదం నిర్వహించారు ఈ అన్న ప్రసాదం దాతలు యక్కలి బాలమ్మ కుమారులు ప్రియాంక లాడ్జి వారు సమర్పించారు, అనంతరం హంస వాహనం ఉభయదాతలు సిద్ధం శివకుమార్ దంపతులు, గోపు వెంకటయ్య దంపతులచే మువ్వా గోపాలుడు హంస వాహనంపై తర్లుపాడు పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇస్తాడు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు వాసవి సత్రం సభ్యులు పోలేపల్లి జనార్దన్, కొలగట్ల భాస్కర్ రెడ్డి, కుందురు చిన్న కాసిరెడ్డి, జవ్వాజి బ్రదర్స్, శివాలయం ధర్మకర్త నేరెళ్ల కుమార్, దోగిపర్తి మల్లిఖార్జున, కొలగట్ల కృష్ణారెడ్డి, బేడుదూరి పుల్లయ్య, విఆర్ఓ భాస్కర్ రెడ్డి, కుందురు శ్రీకాంత్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పూజలు నిర్వహించిన బూచేపల్లి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని చలివేంద్రం వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమెల్యే,



నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, నందిని వివాహ మహోత్సవం సందర్భంగా పూజలు నిర్వహించారు. కాశీ నాయన అన్నదాన ఆశ్రమం లో బూచేపల్లి కుటుంబం అన్నదానం ను నిర్వహించారు. అనంతరం గోశాల లో ని గోవులకు పండ్లు జడ్. పి ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డి దంపతులు తినిపించారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయం ప్రారంభం

### - ప్రారంభించిన గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి

త్రిపురాంతకం, మేజర్ న్యూస్: మండల కేంద్ర మైన త్రిపురాంతకం లో 35 లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రంథాలయ భవనాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాచ గొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్. ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి.లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా



పిచ్చయ్యాయాదవ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న గ్రంథాలయాల్లో 18 నూతన గ్రంథాలయాలను నూతనంగా ఏర్పాటు చేశామని జిల్లాలో కోటి రూపాయలతో పుస్తకాలను కొనుగోలు చేసి జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు అందజేశామని ఆయన అన్నారు. నేటి విద్యా విధానానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత కల్పించారని అందుకు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సంపూర్ణ సహాయ సహకారాలతో తమకు గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పదవి ఇచ్చి నేటి కొత్త భవనం ఏర్పాటుకు అవసరమైన నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి ఈ నిర్మాణం చేయుటకు ఆయన సహాయ సహకారాలు అందించి నిధులు మంజూరు చేయించారని అందువలన మండల కేంద్రంలో అన్ని ఏర్పాట్లతో 35 లక్షల రూపాయలతో నూతన భవనాన్ని నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగిందని మంత్రి సేవలను పిచ్చయ్య యాదవ్ కొనియాడారు.



గ్రంథాలయంలో విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించే ఉద్యోగ పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకమైన పుస్తకాలను గ్రంథాలయంలో ఉన్నాయని ప్రతి విద్యార్థి సాయంత్రం పూట వచ్చి అవసరమైన పుస్తకాలను చదివి ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయి గల ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్ ఆర్డీఓ సబ్ కలెక్టర్ వంటి ఉన్నత స్థాయి పదవులు పొందే విధంగా ఈ గ్రంథాలయంలో పుస్తకాలను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయ లోని పుస్తకాలు చదివి ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆయన కోరారు మండల విద్యాశాఖ అధికారులు తులసి మల్లికార్జున నాయక్ రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ ఇంతవరకు ఎన్నడూ లేని విధంగా జిల్లాలో గ్రంథాలయ సంస్థ ద్వారా కోటి రూపాయలకు పుస్తకాలనుకొని మంచి సదుపాయం గల నూతన భవనాలను నిర్మించడం ఎంతో మంచి చదవకాశమని వారు అన్నారు వందల సంవత్సరాల నాటి చరిత్ర కలిగిన నాయకుల జీవిత చరిత్రలు ఎన్నో ముఖ్యమైన విషయాలు గ్రంథాలయంలో ఉండే పుస్తకాల ద్వారా చదివి తెలుసుకోవచ్చని ఇలాంటి అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్న స్థాయికి ఎదగాలని వారు కోరారు రాష్ట్ర గ్రంథాలయాల యూనియన్ అధ్యక్షులు పివి సుబ్బారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంఘ అధ్యక్షులు డివి సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ త్రిపురాంతకం లోనే కాదు జిల్లాలోని 18 గ్రంథాలయాలను నూతనంగా నిర్మించి అవసరమైన సదుపాయాలు కల్పించి పుస్తకాలను పాటకులకు అందించడం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాచ గొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్ పదవీకాలంలో ఇలాంటి ఏర్పాటు చేయడం రానున్న తరాల వారు కూడా మరువలేని విషయమని వారన్నారు అనంతరం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మాట్లాడుతూ త్రిపురాంతకంలో మంచి వాతావరణం లో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయాల ద్వారా అందించి వారి బంగారు భవిష్యత్తుకు చైర్మన్ ఎంతో మంచి పని చేశారని వారి సేవలు మరువలేనివని అన్నారు గ్రంథాలయంలో పెద్దవారు 100 రూపాయలు ప్రతి విద్యార్థి 50 రూపాయలు సభ్యత్వం కట్టి అవసరమైన పుస్తకాలను తీసుకొని చదివి తిరిగి ఇచ్చే విధంగా ఏర్పాటు చేశామని దేశంలోనే కాదు ప్రపంచంలోని దేశాల చరిత్ర నాయకులు చరిత్ర గల పుస్తకాలు ఈ గ్రంథాలయంలో లభిస్తాయని వాటిని ప్రతి ఒక్కరూ చదువుకొని ఎన్నో విలువైన విషయాలు తెలుసుకోవచ్చని ఆమె అన్నారు. ఎర్రగొండపాలెం వ్యవసాయ మార్కెటింగ్ ఛైర్మన్ సింగారెడ్డి నాగమణి పోలిరెడ్డి మాట్లాడుతూ ఆదిమూలపు సురేష్ సహకారంతో ఈ గ్రంథాలయం నిర్మించడం పిచ్చయ్యా ప్రత్యేక చొరవతో ఈ భవన నిర్మాణం జరిగిందని అందుకు పిచ్చయ్యను అభినందిస్తున్నామని పోలిరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సొసైటీ ప్రెసిడెంట్ డి వేణుగోపాల్ రెడ్డి మండల సచివాలయాల కన్వీనర్ చల్ల ఎల్లారెడ్డి లు పాల్గొన్నారు కార్యక్రమానంతరం సుశీల పిచ్చయ్య యాదవ్ ను ఎంపీపీ సుబ్బారెడ్డిని యాదవు గ్రంథాలయ సెక్రటరీ లను పూలమాలతో శాలువులతో ఘనంగా సత్కరించి సన్మానించారు అనంతరం విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు.





# యువత భవిష్యత్‌ను నాశనం చేసిన జగన్

**- రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పనికిమాలిన ముఖ్యమంత్రి**
**- అవినీతి తప్ప అభివృద్ధి లేదు**
**- టిడిపి, జనసేనతోనే అభివృద్ధి సాధ్యం: గరికపాటి**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. మండలంలోని వేముల గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ప్రభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి, కులాలు, ప్రాంతాలు మధ్య చిచ్చు పెడుతున్నారని, మూడు రాజధానులు పేరుతో ఉన్నా రాజధాని ని నాశనం చేసాడని అన్నారు. ఈ వైకాపా ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి, ముస్లిమ్, మైనారిటీలపై దాడులు పెరిగాయాని అన్నారు. 70శాతం పూర్తి అయిన పోలవరం ప్రాజెక్ట్‌ను రివర్స్ టెండరింగ్ పేరుతో నాశనం చేసాడన్నారు. అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. దర్శి నియోజకవర్గంలో వైకాపాప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. తనని ఆశ్వీరాధించి గెలిపిస్తే ప్రతి గ్రామం నకు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కాలేజీలు ఎర్పాటు చేస్తామన్నారు. ఎన్.ఆర్.ఐల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళిక రూపొందించినట్లు ఎన్నికల ముందే అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. గరికపాటికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వెంకట్ అందరిని ఆప్యాయత పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జెల సుబ్బారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ సర్పంచ్ సూరపురెడ్డి, ఏడు కొండలు రెడ్డి, బేత కోటి రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కి గరికపాటి ఘన నివాళి

దర్శి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా నూజండ్ల మండలంలో రవ్వవరం గ్రామంలోని కొండ గురవయ్య స్వామి వారి తిరునాళ్ళ మహోత్సవం శనివారం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారిని దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినుకొండ నియోజక వర్గ జనసేన నాయకులు నిశ్శంకరావు శ్రీనివాసరావుతో కలిసి కమ్మ సంఘం సత్రంలో గల ఎన్టీయర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నిర్వాహకులు వెంకట్ చేతుల మీదుగా కమ్మ సత్రంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించి, భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భవిష్యత్ మనదే...

### - అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

### - జనసేనపార్టీ కార్యాలయం ప్రారంభంలో జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణం జనసేనపార్టీ మండల కార్యాలయాన్ని శనివారం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, నాయకులు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి బాణసంచా కాలుస్తూ డిజెశబ్దాలతో జనసైనికులు మండల జనసేన అధ్యక్షుడు జానపాటి రాజశేఖర్ అధ్వర్యంలో ప్రధానరహదారి వెంబడి జనసేన కార్యాలయం వరకు జనసేన శ్రేణులు భారీర్యాలీగా నిర్వహించారు. అనంతరం జిల్లాఅధ్యక్షుడు షేక్ రియాజ్, నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులతో కలిసి జనసేన మండల కార్యాలయాన్ని ప్రారంభించి జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరాచక విధ్వంసక వైసీపి ప్రభుత్వాన్ని సాగనంపడానికి జనసేన తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి సమన్వయంతో టిడిపి జనసైనికులు కష్టపడి రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన అభ్యర్థులను భారీమెజారిటీతో గెలిపించాలని అదేవిధంగా జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో గ్రామగ్రామాన అభివృద్ధిచేసి పవన్ కళ్యాణ్ ఆశయానికి అనుగుణంగా పనిచేయాలని తెలుగుదేశం జనసేన నాయకులమధ్య వివాదాలు ఘర్షణ వాతావరణం సృష్టించడానికి వైసీపి నాయకులు ప్రయత్నాలను ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పవన్ కళ్యాణ్ లక్ష్యానికి అనుగుణంగా వైసీపి వ్యతిరేకఓట్లు చీలిపోకుండా వైసీపిని శాశ్వతంగా భూస్థాపితం చేయడానికి టిడిపి జనసేన నాయకులు సమన్వయంగా భాధ్యతగా కలిసిపనిచేసి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అమలుకు జనసేన టిడిపి ఉమ్మడిప్రభుత్వం అవసరాన్ని ప్రజలకు వివరించాలని అంతేకాకుండా పవన్ కళ్యాణ్ చెప్పినప్రకారం స్థానికసంస్థల ఎన్నికల్లో నామినేటెడ్ పదవులలో మూడోవంతు సీట్లు జనసేనకు కేటాయిస్తారని కష్టపడిన ప్రతిఒక్కరికి గుర్తించి జనసేన న్యాయం చేయడం జరుగుతుందని అవినీతి దోపిడీ మాఫియా మోసపూరిత వైసీపి ప్రభుత్వానికి రాష్ట్రంలో స్థానంలేకుండా ప్రతిఒక్కరూ సైనికుల్లా పోరాటం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సిఎస్ పురం పట్టణ నీటిసంఘం మాజీఅధ్యక్షుడు తోటవెంకటేశ్వర్లు(మేస్త్రి) వైసీపిను వీడి జనసేనలో చేరుతున్నట్లు ప్రకటించగా జిల్లాఅధ్యక్షుడు రియాజ్ తోటవెంకటేశ్వర్లుకు జనసేన కండువా కప్పి జనసేనలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లాఅధ్యక్షుడు షేక్ రియాజ్, రాష్ట్రఅధికారప్రతినిధి రాయపాటి అరుణ, నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, మండల జనసేన అధ్యక్షుడు జానపాటి రాజా, జిల్లా నాయకులు చిట్టెంప్రసాద్, రహిముల్లా, గుర్రం మాల్యాద్రి, మురళీకృష్ణ, దొరస్వామి, మండల నాయకులు సంగిశెట్టి శ్రీను బ్రదర్స్, వి.సుబ్బారాయుడు, యాసం శ్రీకాంత్ బ్రదర్స్, పార్ల రాంబాబు, టియన్ఆర్, రేనాటి బ్రదర్స్ పి.పవన్, తోట బ్రదర్స్, గుర్రం బ్రదర్స్, సంగిశెట్టి బ్రదర్స్, ఊసా బ్రదర్స్, పలువురు జనసేన టిడిపి నాయకులు, అభిమానులు కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

## వైకాపా హయాంలోనే వికలాంగులకు గుర్తింపు



దర్శి, మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వ హయాంలోనే వికలాంగులకు గుర్తింపు దక్కిందని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. జిల్లా పరిషత్ నిధుల నుండి వికలాంగులకు మూడు చక్రాల మోటార్ సైకిల్ ను శనివారం పంపిణీ చేశారు.ఒక్కో వాహనం 1 లక్ష 25 వేల రూపాయలు చొప్పున 6 వాహనాలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ దివ్యాంగులకు మోటార్ సైకిల్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా వుంది అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో వికలాంగులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చారు అని అన్నారు. అన్ని రంగాలలో వారికి అవకాశాలు కల్పించడం జరుగుతుంది అన్నారు.దర్శి నియోజకవర్గ ఇంఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల కోసం మా ట్రస్ట్ నుండి అనేక సేవా కార్యక్రమాలు చేశామని వాళ్లకు ఏ అవసరం వచ్చినా మేము సహాయ పడటానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి డిప్యూటీ సి.ఈ.ఓ హనుమంతరావు, ఎంపిడిఓలు రాఘవేంద్ర, హనుమంతరావు, దర్శి మండల కన్వీనర్ వెన్నపూస వెంకట రెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, సానికొమ్ము తిరుపతి రెడ్డి, బండి గోపాల్ రెడ్డి, దాసరి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పరిపాలన నచ్చలేదు

### - ఎమ్మెల్యే స్వామి సమక్షంలో వైసిపి శ్రేణులు టిడిపిలో చేరిక



జరుగమల్లి, మేజర్‌న్యూస్: 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చి చేసేది ఏమీ లేదని ఇప్పటికే ప్రజలు వైయస్సార్ పార్టీకి గుడ్ బాయ్ చెబుతూ తెలుగుదేశం పార్టీకి తీర్థం పుచ్చుకుంటున్నారని కొండెపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం జరుగుమల్లి మండలం వావిలేటిపాడు గ్రామానికి చెందిన మల్లవరపు శ్రీనివాసులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ శనివారం తూర్పు నాయుడుపాలెం ఎమ్మెల్యే స్వామి నివాసంలో వైయస్సార్ పార్టీ విడిచి తెలుగుదేశం పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించినట్టు ఎమ్మెల్యే స్వామి తెలిపారు. వీటిపై వైసీపీకి పార్టీలో ఉంటూ రావడం కారణం ఏమిటి అని ప్రశ్నించగా ఈ వైసీపీ పార్టీ వచ్చి ఉపయోగం లేదని కావున విసిగి చెందిన పార్టీ వల్ల ఎటువంటి అభివృద్ధి జరగలేదని కావున పార్టీకి గుడ్ బై చెబుతూ తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నామని మల్లవరపు శ్రీనివాసులు ఎమ్మెల్యే దృష్టికి తెలిపినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే కొండెపి నియోజకవర్గం నుంచి వైసీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పి.పెదబాబు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఎమ్మెల్యే స్వామి తెలిపారు.

## కూలి పనులకు వెళ్తూ ఆటో బోల్తా

### - పలువురికి గాయాలు - పరామర్శించిన ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతుని పాడు గ్రామానికి చెందిన మహిళలు కనిగిరి మండలం కలగట్ల గ్రామానికి కూలి పనికి ఆటోలో వెలుతూ ఆటో బోల్తా పడి యాక్సిడెంట్ ఆయన సంఘటన శనివారం జరిగింది.



ప్రమాదం జరిగి బాధితులను కనిగిరిలోని డాక్టర్ గోపినాథ్ హాస్పిటల్‌లో వైద్యంచేయించుకుంటున్న మహిళలను, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నర్సింహారెడ్డి పరమశించి డాక్టర్‌ని ప్రమాదానికి తగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, హనుమంతునిపాడు గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొని పరామర్శించారు.

## ఇంటింటికి జనసేన

### - కాలువ కట్ట ప్రాంతంలో పర్యటించిన ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం నందు "ఇంటింటికి జనసేన" కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాలువ కట్ట ఏరియాలో పర్యటించి జనసేన మరియు టిడిపి పార్టీల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని పలువురు ప్రజలను కోరిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్,



జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామక్రిష్ణ, చలపతి, పిచ్చయ్య, ఫణి, ఖాజావలి, శివ సింగ్, ఇ.శ్రీను, ఆది నారాయణ, జానకి రామ్, కళ్యాణ్, శంకర్, కే.శ్రీనివాసులు, రమేష్, జె.శ్రీనివాసులు, పుల్లయ్య పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీలో జయంతి బాబు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్నంగి గ్రామంలో బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు గారి ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో ప్రతి ఇంటికి సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ



ఎమ్మెల్యే,టిడిపి పార్టీ అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ వెళ్లి టిడిపి పార్టీ మేనిఫెస్టోలోని పథకాలను గురించి వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఎన్ విజయ్ కుమార్‌తో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ రంగరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్న బాల సుబ్రహ్మణ్యం, గ్రామ పార్టీ అధ్యక్షులు నారిపెద్ది అనిల్, బొదపటి గోపి, అన్నబతిన శ్రీనివాసరావు, రావిపాటి రమేష్, రావిపాటి శ్రీను, బొడపటి సుబ్బారావు, పోధ కొండయ్య, చేవుతురి శ్రీను, మండవ గోపి, కాకర్ల విజయ్, చింతల శ్రీనివాసరావు, ముల్లురి మురళి కొప్పోలు అంకమ్మరావు, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్, చెరుకూరి శ్రీనివాసరావు, ఎద్దు సురేష్, రాయపాటి శ్రీనివాసరావు, రావిమహేష్, రావి నరసింహారావు, ఐటీడీపి నాగరాజు, అంజయ్య సురేష్, అన్నబత్తిన శివ, రామకృష్ణ, వడ్డెంపూడి శ్రీనివాసరావు, వేణు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 11వ బౌద్ధ మహాసమ్మేళనం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ శాఖ వారి ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆదివారం విశాఖపట్నంలోని అంబేద్కర్ భవన్ నందు జరగబోవు "11 వ బౌద్ధ మహాసమ్మేళనం"నకు ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు మినీ బస్ వాహనం ద్వారా జిల్లా కేంద్రమైన ఒంగోలు నుండి విశాఖపట్నంకు బయలుదేరడం జరిగింది. పరమ పూజ్య బోధిసత్వ బాబా సాహెబ్ ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కలలుగన్న ప్రబుద్ధ భారతాన్ని నిర్మించేదిశగా అడుగులు వేస్తూ ఈ బస్సు యాత్రా కార్యక్రమాన్ని టిబిఎస్ఐ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రకాశం జిల్లా గౌరవాధ్యక్షులు కసుకుర్తి వెంకటేశ్వర్లు పంచశీల జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించగా టిబిఎస్ఐ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడ్లూరి నాగేశ్వరరావు ఈకార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి టిబిఎస్ఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు ఇ.మహేష్, కె.శ్రీనివాస్, వై.సిద్ధార్థ, సిహెచ్ బాబు, బి.రాజేష్, కె.అనీల్, కె.రామకృష్ణ, డి.శ్రీను, సిహెచ్ ప్రేమ్‌చంద్, యు.ఆనంద్ సాయి, యు.నాని, ఎస్.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం రావాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణం రాచర్ల గేట్‌లో ఉన్న కలియుగ



దైవం వెంకటేశ్వర స్వామికి కుంకుమ అర్చన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, కేంద్రంలో మరో సారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని మోడీకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామీ వారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు రమణ పాల్గొనడం జరిగింది.

## కోరిన కోర్కెలు తీర్చే తల్లి శ్రీలక్ష్మి తిరుపతమ్మ

### - వైభవంగా అమ్మవారి కళ్యాణం

### - పాల్గొన్న బూచేపల్లి, గరికపాటి, నారపుశెట్టి

దర్శి, మేజర్‌న్యూస్: కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి అని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దర్శిలోని బ్రహ్మం గారి దేవాలయంలో శ్రీ గోపయ్య సమేత లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం ను కన్నుల పండుగగా భక్తులు నిర్వహించారు.



దేవాలయంను వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలకరించారు. పట్టణ వైకాపా అధ్యక్షులు కట్టే కోట హరీష్, అనంత లక్ష్మి దంపతులు, మరో నాలుగు జంటలు పీటలపై కూర్చొని వేద పండితుల మంథరోచారణ నడుమ స్వామి వార్ల కల్యాణ క్రతువును నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో జడ్.పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గం జనసేన నాయకులు గరికపాటి వెంకట్, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వాసవి వనిత క్లబ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న వాలంటీర్ భాగ్యలక్ష్మి

పొదిలి మేజర్ న్యూస్ : సూదనగుంట సచివాలయం పరిధిలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను శనివారం ఒంగోలు లో జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులమీదుగా బెస్ట్ వాలంటీర్ అవార్డ్ అందుకున్న సూదనగుంట సచివాలయం వాలంటీర్ దేశం భాగ్యలక్ష్మి అందుకున్నారు.



## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి, పంగులూరు మండలాల్లోని పలు కుటుంబాలను ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ శనివారం వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. పంగులూరు మండలం ముప్పవరం గ్రామానికి చెందిన గెల్లా పోతులూరి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న పట్టణంలోని మూడవ వార్డుకు చెందిన బౌజంకు విమలమ్మ ను, మేడిద జైపాల్ ను, పక్షవాతం బారిన పడిన మద్దు మాల వెంకట్రావు, కత్తి చంద్రయ్య లను పరామర్శించారు. అనంతరం పాశం అడవిరాజు మరియు అరబోలు అల్లూరమ్మ ఇటీవల వేరువేరు కారణాలతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శనివారం వారి వారి స్వగృహాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.





# 26న ఒంగోలులో 'జయహో బీసీ'ను విజయవంతం చేయాలి

**టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 26వ తేదీన ఒంగోలులో చేపట్టబోయే జయహో బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఒంగోలు బృందావనం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేశారు. ఈ సందర్భంగా నూకసాని మాట్లాడుతూ వెనుకబడిన బడుగు బలహీన వర్గాల బీసీ నాయకుల సమస్యలపై, బీసీల అభివృద్ధికి కోసం తీసుకోవలసిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక, రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశంపార్టీ గెలుపే ధ్యేయంగా చేపట్టవలసిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలియజేసారు. ఒంగోలు పార్లమెంటు స్థాయిలోని అన్ని నియోజకవర్గాల నుండి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, అనుబంధ విభాగాల కమిటీలలోని బడుగు బలహీనవర్గాలు, బీసీ నాయకులు, బీసీ సాధికార సమితి కమిటీ సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, అందరూ పాల్గొని జయహెూ బీసీ సభను విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

# రామాయణ ప్రవచనాన్ని ప్రారంభించిన పొన్నూరి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రామాయణం ఆదికావ్యం, శ్రీరామకథ మధురాతి మధురం, మానవతా విలువలకు ప్రతీక వాల్మీకి రామాయణం అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసములు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఒంగోలు మండలం వలివేటి వారిపాలెంలో వెలసిన శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానంలో వాల్మీకి రచించిన సంపూర్ణ రామాయణ ప్రవచనాన్ని పొన్నూరు శ్రీనివాసులు ప్రారంభించారు. పరబ్రహ్మమైన, పరతత్వమైన, సాక్షాత్తు ఆ శ్రీమన్నా రాయణుడే శ్రీరామచంద్రమూర్తిగా మానవుడిగా అవతరించి ధర్మ మార్గాన్ని తాను అనుసరించి మానవులు ఎలా నడుచుకోవాలో ఆయన మార్గం ద్వారా చూపించాడని అన్నారు. 24వేల శ్లోకాలతో బాలకాండ, అయోధ్యకాండ, అరణ్యకాండ, కిష్కింద కాండ, సుందరకాండ, యుద్ధకాండ, ఉత్తరకాండలుగా రాముడి చరిత్రను వాల్మీకి మహర్షి జనులకు అందించాడని అన్నారు. రామాయణ పారాయణ, ప్రవచనం, గానం, సర్వోత్కృష్టమైనదని అన్నారు. పది రోజులు పాటు జరిగే వాల్మీకి సంపూర్ణ రామాయణ ప్రవచన యజ్ఞానికి విచ్చేసిన ప్రవచకులు బ్రహ్మశ్రీ పొన్నూరు వేంకట శ్రీనివాసులుకు నిర్వాహకులు, అర్చక స్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కోదండరామస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన అనంతరం ఉపన్యాస యజ్ఞాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎఱ్ఱన సాహిత్య పరిషత్ అధ్యక్షులు మైనంపాటి సాయికుమార్, శ్రీవారి సేవకులు పొత్తూరి బదరి గోపాల్, అర్చక స్వామి నారాయణం కళ్యాణ చక్రవర్తి, నిర్వాహకురాలు ఇందు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం జనసేన ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

**సమన్వయంతో విజయమే లక్ష్యంగా పనిచేద్దాం – పర్చూరు సర్వతోముఖాభివృద్ధికి కృషి**

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**



ఇంకొల్లు, మేజర్‌న్యూస్ : రానున్న రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఉన్నారు. శనివారం ఇంకొల్లులో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపూడి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన జన సైనికులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇరుపార్టీల నాయ కులు సమన్వయంతో ఐక్యంగా పనిచేయాలన్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచిం చారు. కనివిని ఎరుగని మెజారిటీ సాధించబోతు న్నామని పేర్కొన్నారు. మూడోసారి తనపై నమ్మకంతో అభ్యర్థిగా ప్రకటించిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సంక్షేమం,నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి పని చేస్తానన్నారు.

# ఎమ్మెల్యే బుర్రా వైపు అధిష్టానం చూపు

**మొదటి పేజీ తరువాయి** సమన్వయకర్తగా ప్రకటించి సుమారు పది రోజులు గడుస్తున్నా ఆమె కాని ఆమె కుటుంబ సభ్యులు కాని కందుకూరు వైపు వచ్చిన దాఖలాలు లేవు. కందుకూరులో నెలకొని ఉన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో తొలిసారి ఎన్నికలకు అవకాశం లభించినా తాము ఏ మేరకు కందుకూరులో రాణించగలమనే డోలాయమాన పరిస్థితి వలనే కందుకూరులో బాధ్యతలు స్వీకరించే విషయంలో నూతన సమన్వయకకర్త అరవిందయాదవ్ వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. దీంతోపాటు కందుకూరుతో ఎలాంటి సంబంధం లేకుండా ఎన్నికల కోసం వెళితే నాన్‌లోకల్ ముద్ర వెంటాడుతుందనే కారణం కూడా అరవిందను సందిగ్ధంలో పడేసింది. కందుకూరులో ఉన్న వైకాపా క్యాడర్‌లో అధికశాతం సిట్టింగ్ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి అనుచరగణం కావడంతో అరవిందకు ఏ మేరకు సహకరిస్తారో అనే ఆలోచనలతోనే కందుకూరులో రాజకీయంగా వెనుకడుగు వేసేందుకు వెనకాడుతున్నారు.

**ఆలోచన మార్చుకుంటున్న వైకాపా అధిష్టానం**

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశీసులతో కందుకూరు సమన్వయకర్తగా కటారి అరవింద యాదవ్‌ను సమన్వయకర్తగా నియమింపబడిన స్థానిక రాజకీయ పరిస్థితుల రీత్యా ఆమె బాధ్యతలు స్వీకరించేందుకు వెనకాడుతున్నారని వైకాపా అధిష్టానం గ్రహించింది. ఆమె స్థానంలో తాను పోటీ చేస్తానని అరవింద తండ్రి పెంచలయ్య వైకాపా అధిష్టానాన్ని కోరినా అందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. ఇలాంటి పరిస్థితుల్లో సమస్యను సద్దుమణిగించేందుకు కందుకూరుకు మరో బీసీ వ్యక్తిని సమన్వయకర్తగా నియమించేలా అధిష్టానం వేగంగా ఏర్పాట్లు చేస్తుంది. ఈ మేరకు కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను కందుకూరు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్దమైంది. ఇప్పటికే ఆలస్యం జరగడంతో వైకాపా నుంచి టిడిపిలోకి వలసలు ప్రారంభమవడం, అరవింద కంటే బుర్రా పోటీలో ఉంటే వైకాపాకు మేలు అని వైకాపా క్యాడర్ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లడంతో తన ఆలోచనను మార్చుకునేందుకు వైకాపా అధిష్టానం సిద్దమైంది. ఒంగోలులో జరిగిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమంలోను కందుకూరుకు చెందిన పలువురు వైకాపా వర్గీయులు అరవింద ఆధ్వర్యంలో వైకాపా నిలవబడలేదని కావున మరోసారి ఆలోచించాలని కోరారు. ఇప్పటికే వైకాపాలోని ముఖ్యులు ఎమ్మెల్యే బుర్రాతో చర్చించడం జరిగింది. ఆయన సైతం కందుకూరు నుంచి పోటీకి సుముఖంగానే ఉన్నట్లు సమాచారం.

# పమిడి కోటయ్య ఆశయాలను కొనసాగిస్తాం

**పొందూరు భవన్‌లో ఘనంగా 4వ వర్ధంతి, కమిటీ సభ్యులు ఘన నివాళి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కామ్రేడ్ పమిడి కోటయ్య ఆశయాలను కొనసాగిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. 4వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని పొందూరు గ్రామంలోని కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొందూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, టీ కొట్టులలో రెండు గ్లాసుల విదానానికి ప్రతిరేకంగా దళితులకు అండగా వుండి ఆలయ ప్రవేశం చేయించారు. గ్రామాల్లో పెద్దందార్లు దళితులను గ్రామాల్లో ఉన్న బావిలో మంచినీల్లు తోడుకోనివ్వ పోతే ముందుండి భావిలో నీల్లను తోడించినారు. పొందూరు గ్రామ సర్పంచిగా పని చేసి గ్రామాన్ని అభ్యుదయ బావాల వైపు నడిపి జిల్లాలో ఏఉద్యమము జరిగినా పొందూరు గ్రామ ప్రజలు ముందుండే విధంగా తయారు చేశాడు.

# రణక్షేత్రంలోకి ఉద్దండులు

**మొదటి పేజీ తరువాయి** జరిగింది. ఎరిక్షన్‌బాబు తొలినుంచి తెలుగుదేశం పార్టీకి విధేయులుగా ఉంటూ వచ్చారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని వేమూరు ఎస్సీ రిజర్వుడు స్థానానికి మాజీ మంత్రి నక్కా అనందబాబుకు కేటాయించారు. రేపల్లె అనగాని సత్యప్రసాద్, బాపట్ల అసెంబ్లీకి వేగేశన నరేంద్రవర్మ, పర్చూరు అసెంబ్లీకి సిట్టింగ్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కేటాయించారు. అద్దంకి నియోజవకర్గం నుంచి మరలా సిట్టింగ్ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను బరిలోకి దించారు. సంతనూతలపాడు ఎస్సీ రిజర్వుడు స్థానంలో మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్‌కు అవకాశం కల్పించారు. బాపట్ల, ఒంగోలు పార్లమెంట్ పరిధిలో 10 మంది అభ్యర్థులను ప్రకటించారు. ఇందులో నాలుగు ఎస్సీ రిజర్వుడు స్థానాలు ఉన్నాయి.

## నియోజకవర్గాల్లో సంబరాలు

తెలుగుదేశంపార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో నియోజకవర్గాల్లోని తెలుగుదేశం పార్టీలో నూతనోత్సహం నెలకొంది. అనేక చోట్ల టిడిపి క్యాడర్ బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈసారి ఎన్నికలు హెూరాహెూరీగా జరిగే అవకాశం ఉన్న తరుణంలో టిడిపి నియోజకవర్గాలలో బలమైన అభ్యర్థులను పోటీలో ఉంచుతుందని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా పార్టీని నమ్ముకున్న వారికి ఎక్కడ నష్టం జరగకుండా తొలి నుంచి భావించిన వారందరికీ తొలిజాబితాలో అవకాశం లభించింది.

ఒంగోలు పార్లమెంట్ పరిధిలో టిడిపి అసెంబ్లీ అభ్యర్థులు

1. ఒంగోలు – దామచర్ల జనార్ధన్‌రావు
2. కొండపి – డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి(ఎస్సీ)
3. కనిగిరి – ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
4. యర్రగొండపాలెం –ఎరీక్షన్‌బాబు (ఎస్సీ)

**బాపట్ల పార్లమెంట్ పరిధిలో టిడిపి అసెంబ్లీ అభ్యర్థులు**

1. వేమూరు – నక్కా అనందబాబు (ఎస్సీ)
2. రేపల్లె – అనగానిసత్యప్రసాద్
3. బాపట్ల – వేగేశన నరేంద్రవర్మ
4. పర్చూరు – ఏలూరుసాంబశివరావు
5. అద్దంకి – గొట్టిపాటి రవికుమార్
6. సంతనూతలపాడు – బిఎన్ విజయ్‌కుమార్ (ఎస్సీ)

# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వాలంటీర్ అవార్డు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదగా కొనకనమిట్ల మండలం నాగంపల్లి సచివాలయంలో వాలంటీర్గా పని చేస్తున్న కోటపాటి బ్రహ్మారెడ్డి మండల స్థాయి ఉత్తమ వాలంటీర్ అవార్డు అందుకున్నారు. ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదగా ఈ అవార్డు

# వేసవిలో నీటి సమస్య లేకుండా చూస్తాం:గరికపాటి



దొనకొండ, మేజర్‌న్యూస్ : మండలంలో నీటి సమస్య లేకుండా త్వరలో ఎన్నారై నిధులతో మోడల్ వాటర్ ప్లాంట్లను అవసరమైన చోట ఏర్పాటు చేసి వేసవిలో నీటి సమస్య లేకుండా చూస్తామని దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. మండల నాయకులు వీరపునేని వెంకన్నచౌదరి మండలంలో నీరు అవసరమైన చోట ట్యాంకర్లతో తోలడానికి రెండు ట్యాంకర్లు ఏర్పాటుచేశారు. వాటిని శనివారం దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకన్న చౌదరి మాట్లాడుతూ నీటి సమస్య ఎక్కడ ఉన్నా తమకు తెలిపితే అక్కడికి ట్యాంకర్ ద్వారా నీరు పంపిస్తామన్నారు. అవసరమైతే అదనంగా ట్యాంకర్లు ఏర్పాటు చేస్తామన్నారు. టిడిపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కలసి పనిచేసి రాబోవు ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగమనేని హనుమంతు, వల్లపునేనీ వెంకటస్వామి, కామేపల్లి చెంచయ్య, పులిమి రమణ యాదవ్, తాండ్ర వెంకటేశ్వర్లు, షేక్ సుభాని, దుగ్గెంపూడి కోటేశ్వరరావు, తోట కోటేశ్వరరావు, వేగినాటి అల్లూరయ్య, విప్పర్ల శేషు, విప్పర్ల వెంకటరామయ్య, వల్లపునేని ఆదినారాయణ, పనిదపు అనంతరాములు, పులిమి శివ, బోయపాటి సుబ్బయ్య, బత్తుల గాలయ్య, సత్యానందం, కుంట రామసుబ్బయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారాన్ని కోరుతూ గరికపాటి వెంకట్‌ను కలిసిన ఉపాధ్యాయ సంఘాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ జనసేన నేత గరికపాటి వెంకట్ ను కలిసిన ఉపాధ్యాయ సంఘాలు. పాత సిపిఎస్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేతలు శనివారం సాయంత్రం జనసేన నేత గరికపాటి వెంకటన కలిసి తమ సమస్యలను విన్నవించారు. జనసేన-తెలుగుదేశం ఉమ్మడి మేనిఫెస్టోలో కూడా ఉపాధ్యాయుల సమస్యలపై పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇస్తూ ఆ మేనిఫెస్టోలో జత చేయాలని మీ పార్టీ పెద్దలకు తెలియజేయాలని యుటిఎఫ్ నాయకులు వెంకట్‌కి వివరించారు. అసంఘటితంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల అనేకమంది నూతన సిపిఎస్ విధానం వల్ల ఇబ్బంది పడుతున్నారని వివరించారు అనేక రాష్ట్రాలు పాత సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తుందని గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలపై కత్తికట్టి కొత్త విధానాన్ని తీసుకువచ్చి ఇబ్బంది పెడుతున్నారని రాష్ట్రంలో ఉన్న 11లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు పాత సిపిఎస్ విధానాన్ని అమలుచేయడం వల్ల లాభపడతారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి జనసేన మేనిఫెస్టోలో అదేవిధంగా తెలుగుదేశం మేనిఫెస్టోలో తమ సమస్యలను సానుకూలంగా చేర్చాలని కోరారు. గత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కొత్త ప్రభుత్వాన్ని మేము స్వాగతిస్తామని కూడా వారు హామీ ఇచ్చారు. గరికపాటి వెంకట్‌ని కలిసిన వారిలో యుటిఎఫ్ నేతలు యుటిఎఫ్ నేతలు ఎం శ్రీను డి తిరుపతి స్వామి పి కాశి రామారావులు ఉన్నారు.

# ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థిగా దామచర్ల జనార్ధన్

**– సంబరాల్లో టిడిపి శ్రేణులు –**



ఒంగోలు,మేజర్‌న్యూస్: ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థిగా దామచర్ల జనార్ధన్ ఖరారైయ్యారు. టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల విడుదల చేసిన జాబితాలో ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థిగా దామచర్ల జనార్ధన్ పేరు ఉంది. దీంతో ఒంగోలు నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు సంబరాల్లో మునిగారు. ఒంగోలు పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఆనందంలో మునిగారు. విక్టరీ సింబల్ చూపిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. దామచర్ల గెలుపు ఎవ్వరూ ఆపలేరని స్పష్టం చేస్తున్నారు.

# 27న 'జాబ్ మేళా'ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 27వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. జవహర్ నాలెడ్జ్ కేంద్రం, డి.యస్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఒంగోలులో 27వ తేదీ ఆంధ్రప్రదేశ్ కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ 'జాబ్ ఫెస్ట్-2024' సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ జాబ్ మేళాకు సంబంధించి కలెక్టరేట్ క్యాంప్ ఆఫీసర్లు కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఫ్లైయర్ ఇన్ ఆర్గనైజేషన్ జరిగినది. కలెక్టరేట్ క్యాంప్ ఆఫీసుల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కళ్యాణి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, జవహర్ నాలెడ్జ్ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వున్న ఉలవపాడు, కందుకూరు, కనిగిరి, కంభం, ఎర్రగొండపాలెం, దర్శి, దోర్నాల, అద్దంకి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అందరూ ఈ జాబ్ ఫెస్ట్-2024 జాబ్ మేళాకి తప్పని సరిగా విద్యార్థులు అందరూ హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్‌ని తెలియచేశారు. ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న, చదువు అయిపోయిన విద్యార్థులు కూడా ఈ జాబ్ మేళాకి అర్హులు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పి.జి విద్యార్థులు పాస్, ఫైల్ జాబ్ మేళాకి అర్హులు వచ్చేటప్పుడు విద్యార్థులందరూ మూడు సెట్లు జిరాక్స్ తీసుకొని రావలి అని ఆమె తెలి పారు. ఈ 'జాబ్ ఫెస్ట్- 2024' జాబ్ మేళాలో 16కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారనిజవహర్ నాలెడ్జ్ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. వి. రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియ జేశారు.కావున విద్యార్థిను లందరూ ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణంకి వచ్చి హాజరు కావలసిందిగా ఆమె కోరారు.

# చట్టంతో విభేదించిన పిల్లల పట్ల స్నేహపూర్వక వాతావరణంలో విచారించాలి




**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : చట్టంతో విభేదించిన పిల్లల పట్ల స్నేహపూర్వక వాతావరణంలోని విచారించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ ఏ. భారతి అన్నారు. శనివారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో జువ్వనైల్ జస్టిస్ యాక్ట్ అనే అంశం మీద పోలీస్ అధికారులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ పోలీస్ అధికారులు విచారణ సమయంలో సాధారణ దుస్తుల్లోనే విచారించాలని, సంయమనంతో వ్యవహరించాలి అని, నేరం జరగడానికి దారితీసిన పరిస్థితుల గురించి పూర్తిగా అవగాహన కలిగి వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. శ్యాం బాబు మాట్లాడుతూ తమ సంస్థ తరపునుండి పోలీస్ అధికారులకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని అన్నారు చట్టంతో విభేదించిన పిల్లలకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి భాను సాయి గౌరవ సుప్రీంకోర్టు యొక్క జువెనైల్ జస్టిస్ యాక్ట్ యొక్క వివిధ తీర్పులను వివరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డిఎస్పి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమం తదనంతరం శిక్షణ పూర్తిచేసిన పోలీసు అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు.

# డిఎస్పీ, ఆర్ఐ, ఆర్ఎస్ఐలకు ఆత్మీయ వీడ్కోలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించి సాధారణ బదిలీలులో భాగంగా బదిలీ అవుతున్న దిశా డిఎస్పీ సీహెచ్. శ్రీనివాసరావు, ఆర్ఐ (అడ్మిన్) శ్రీహరి రెడ్డి, ఆర్ఎస్ఐలు ప్రసాద్, శివ ప్రసాద్, రవి లను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, పోలీసు అధికారులు శాలువ కప్పి సన్మానించి, జ్ఞాపికలు అందజేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రైమ్ ఎగనెస్ట్ ఉమన్, ఫోక్సో కేసుల దర్యాప్తు, నిందితులకు శిక్ష పడేలా చేయుట, భార్య భర్తలగొడవలు, కుటుంబ తగాదాలకు కౌన్సిలింగ్ నిర్వహించి వాటిని పరిష్కరించుటలో దిశ డిఎస్పీ కృషిని అభినందించారు. బదిలీపై వెళ్లిన జిల్లాలో కూడా ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ట పెంచాలని, వృత్తిజీవితంలో మరిన్ని పదోన్నతులు, పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఆర్ఐ సీతారామరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# 26న 'రాష్ట్ర పునర్నిర్మాణ పోరాట సభ'కు తరలిరావాలి

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 26వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో అనంతపురం పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ దగ్గర్లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో జరగనున్న రాష్ట్ర పునర్నిర్మాణ పోరాట సభకు వేలాదిగా ప్రకాశం జిల్లా నుండి కాంగ్రెస్ నాయకులూ ,కార్యకర్తలు ,ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు ఈదా సుదాకరరెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, పీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిలారెడ్డి, సిడబ్ల్యూసీ డా. ఎన్. రఘువీరారెడ్డి, సిడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు, మాజీ రాజ్యసభసభ్యులు కెవిపి రామచంద్రరావు, సిడబ్ల్యూసీ, మాజీ మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యూసీ నాయకులు పాల్గొంటారని తెలిపారు.

# గ్రూప్ 2 స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు: జిల్లా ఎస్పీ



బాపట్ల మేజర్ న్యూస్ ఫిబ్రవరి 25న రాష్ట్రవ్యాప్తంగా ఏ.పీ.పీ.ఎస్సీ ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్ 2 స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలకు జిల్లాలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశా మని జిల్లా ఎస్పీ తెలిపారు. బాపట్ల జిల్లాలోని 25 పరీక్షా కేంద్రాలలో మొత్తం 7671 మంది అభ్యర్థులు గ్రూప్ 2 ఫిలిమ్స్ పరీక్షలు వ్రాయుటకు హాజరుకానున్నారన్నారు. దానికి అనుగుణంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. డిఎస్పి స్థాయి అధికారులు ముగ్గురు, 12 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు, మొత్తం 224 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నా రన్నారు.గ్రూప్ 2 స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలు రాసే అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించే నియమ నిబంధనలు పాటించాలన్నారు.హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదైనా ఒరిజినల్ ఐడి కార్డ్ తో ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు.పరీక్ష పూర్తయ్యేంతవరకు పరీక్షా కేంద్రం నుండి అభ్యర్థులు బయటకు వెళ్ళుటకు అనుమతిం చబడద న్నారు. సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూ టూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతిం చబడరని,అభ్యర్థులు వెంట తెచ్చుకునే విలువైన సామాన్లు, వస్తువులు వారే సొంతంగా భద్రపరచు కోవాలన్నారు. అభ్యర్థులు మాల్ ప్రాక్టీసెస్, చెడు ప్రవర్తనకు పాల్పడితే ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్ ఫెయిర్ మీన్స్) యాక్ట్, 1997 చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని,పరీక్షా కేంద్రా ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున, పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమికూడడం నేషేదమని, జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వేయవలెనని ప్రజలకు సూచించారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైన డయల్ 100, 112 (లేదా) బాపట్ల ఎస్పీ హెల్ప్ లైన్ నెంబర్ 83338 13228కు కాల్ చెయ్యాలని సూచించారు.

# మత్తు పదార్థాల రవాణాను అరికట్టాలి

## పెండింగ్ కేసులను వేగవంతంగా చేధించాలి

## జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి సెబ్ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో మత్తు పదార్థాల రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలని జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలో నాటుసారా, గంజాయి వంటి మాదకద్రవ్యాల, సరఫరా, విక్రయం, ఇతర రాష్ట్రాల అక్రమ లిక్కర్, ఇసుక సంబంధిత కేసులు, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు మరియు తదితర అంశాలపై శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని సెబ్ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు సమీక్షించి ఆయా కేసుల దర్యాప్తులో పురోగతి, ముద్దాయిల అరెస్ట్ లపై ఆరా తీసి వారికి పలు సూచనలు, సలహాలు తెలియచేసారు. దర్యాప్తు అధికారులు పెండింగ్ కేసులను త్వరితగతిన చేదించాలని, దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జిషీట్ దాఖలు చేయాలని, కోర్టు విచారణలో ఉన్న కేసుల పురోగతిని నిశితంగా పర్యవేక్షిస్తూ నిందితులకు శిక్షలు పడేలా చేయాలని ఎస్పీ సూచించారు. జాతీయ రహదారులు, పారిశ్రామిక వాడలు, మారుమూల ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిపై ప్రత్యేక దృష్టి సారించాలని, గంజాయి సరఫరా ఎక్కడి నుండి ఎక్కడికి చేరుతుందో, చివరిగా ఎవరు వినియోగిస్తున్నారో అంత వరకు గల నెట్వర్క్ ను ఛేదించి వారందరిపై కఠినమైన శిక్ష పడేలాగా కేసులు నమోదు చేసి, జిల్లాలో గంజాయి ఆనవాళ్ళు, అవశేషాలు లేకుండా సమూ లంగా అరికట్టాలని, మాదకద్రవ్యాలతో కలిగే దుష్ప్రభావా లపై కాలేజీల్లో విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించి, వారు గంజాయికోరల్లో చిక్కుకోకుండా వారి భవి ష్యత్తును కాపాడాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలోని బార్ & రెస్టారెంట్ల ఇండెంట్లు లను తరచూ పరిశీలించాలని, ఏమైనా అవకతవకలను గుర్తించిన ఎడల ఆకస్మికదాడులు నిర్వ హించి అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా చూడా లన్నారు. నాటుసారా, గంజాయి, ఇతరరాష్ట్రాల అక్రమ మద్యం, నిషేధిత పొగాకు ఉత్పత్తుల రవాణా, విక్రయాలు అరికట్టేలా ఎస్ఈబీ, జిల్లా పోలీస్ సిబ్బంది పక్కా ప్రణాళికను రూపొందించుకుని సమన్వయంతో ఎప్పటికప్పుడు ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ఏఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఒంగోలు సెబ్‌ఈఎస్ రవికుమార్, మార్కా పురం ఏఈఎస్, సిఐ, సెబ్ సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# పమిడి కోటయ్య ఉద్యమ స్ఫూర్తితో జిల్లాలో సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

## – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఎం జిల్లా నేత పమిడి కోటయ్య స్ఫూర్తితో జిల్లాలో సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా సీనియర్ నేత పమిడి కోటయ్య వర్ధంతి సభ శనివారం సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సభలో పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం పార్టీ ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన నేత పమిడి కోటయ్య గారనీ అన్నారు. పార్టీ కీలక సందర్భంలో జిల్లాలో పార్టీ వైపు ఎవరు లేకపోయినా పమిడి కోటయ్య గారు ఒక్కరే పార్టీ వైపు నిలబడ్డారన్నారు. ఒక్కరే జిల్లాలో పార్టీ విస్తరణకు , నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. పొందూరులో జన్మించిన పమిడి కోటయ్య ఆ గ్రామ సర్పంచ్ గా 30 సంవత్సరాల పాటు పని చేశారన్నారు. గ్రామ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు. 1989లో జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి కూడా కృషి చేశారన్నారు. పమిడి కోటయ్య ఉద్యమస్ఫూర్తితో జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య మాట్లాడుతూ పమిడి కోటయ్య విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు పార్టీలో ఉన్నారన్నారు. అధ్యక్షత వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ పమిడి కోటయ్య ఒక్కరే పార్టీ ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక భూమిక పోషించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు జీవి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, షేక్ మాబు, కంకణాల ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు జి. శ్రీనివాసులు, పి. కల్పన, బి. రఘురాం, తోట తిరుపతిరావు, వి. బాలకోటయ్య, నగర నాయకులు టి. మహేష్, గంధం నరసయ్య, ఎమ్మెల్వి ప్రసాదరావు, సువర్ణ రాజు, కె. బాలచంద్రం, జి. శేషయ్య ప్రజా సంఘాల నాయకులు కేఎఫ్ బాబు, వినోద్, కంకణాల వెంకటేశ్వర్లు సూదనగుంట నరసింహారావు, రజిని షేక్ అమీర్, బ్రహ్మయ్య, జి. రవి, కె. గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖంపై మచ్చలు పోవాలంటే..?

## వారానికి ఓసారైనా ఆవిరిపట్టండి

ముఖంపై గల మచ్చలు తొలగిపోవాలంటే వారానికి రెండు సార్లు ముఖానికి ఆవిరి పట్టాలి. వస్తున్నది వేసవి కాలం కావడంతో ఎండలో తిరగడం ద్వారా చర్మం కమిలిపోతుంది. అలాంటప్పుడు చర్మం నిర్జీవంగా మారుతుంది. అందుకే ఏదైనా క్రీమ్‌ను ముఖానికి రాసుకుని మ ృదువుగా మర్దన చేసుకుని ఆవిరిపడితే చర్మం నిగారింపును సంతరించుకుంటుంది. చర్మానికి తేమనిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను తొలగించుకోవాలంటే.. ఆవిరి స్నానానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అందుబాటులో లేనప్పుడు కనీసం ముఖానికైనా ఆవిరి పడితే మేలు. అయితే నీరు మరీ వేడిగా మసలుతున్నప్పుడు ఎక్కువ సమయం ఆవిరి పట్టకూడదు. అలా చేస్తే చర్మం ఎర్రగా కందిపోతోంది. ముఖం మీద విపరీతంగా మొటిమలున్నవారు ఆవిరికి దూరంగా ఉండటం మంచిది. ఆవిరి పట్టడం ద్వారా ముఖ చర్మంలో రక్తకణాలు ఉత్తేజితమవుతాయి. రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. చర్మ కణజాలానికి సరిపడా ప్రాణవాయువు అందుతుంది.

# వైసీపీ మద్యం అమ్మకాలపై జనసేన యుద్ధం



రేపల్లె మేజర్‌న్యూస్: వైసీపీ ప్రకటించిన సిద్ధం పోస్టర్లపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో యుద్ధం ప్రకటిం చినట్లు జనసేనపార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ తెలుపారు. శనివారం స్థానిక ఇసుకపల్లి వద్ద గల ప్రభుత్వం మద్యం దుకాణం వద్ద జనసేన తెలుగుదేశం పార్టీ సంయుక్తంగా పార్టీ జెండాలతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మహేష్ మాట్లా డుతూ స్థానిక సమస్యలను అజెండాగా చేసుకుని వైసీపీ పై జనసేన పార్టీ సిద్ధాంతపరమైన యుద్ధం ప్రారంభించినట్లు తెలిపారు. సిద్ధంకి రోజుకో యుద్ధం పేరున కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం చేతే మద్యం అమ్మించడంపై మండిపడ్డారు. మద్యం అలవాటు ఉన్నవారు ప్రభుత్వం అమ్మే నాణ్యత లేని దిక్కుమాలిన మద్యం త్రాగి అనారోగ్యంతో మరణిస్తున్నారని తెలియజేశారు. ఈ నాణ్యత లేని మద్యం తాగడం వల్ల మత్తులో మితిమీరి నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడుతూ సంఘవిద్రోహ శక్తులుగా మారుతున్నారని ఆవేదన చెందారు. తాను అధికారంలోకి వస్తే మద్యాన్ని నిషేధిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాబోయే 5 సంవత్సరాలలో మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా హామీగా చూపించి అప్పులు తీసుకురావటం అంటే తాగుబోతులను తాకట్టు పెట్టటమే అని అన్నారు. మాటకి ముందు ఓ సారి మాటకి తరువాత ఓ సారి మాట తప్పను మడమ తిప్పను అనే జగన్మోహన్ రెడ్డి మద్యపాన నిషేధం హామీ విషయంలో ఎందుకు మాటమీద నిలబడ లేదని ప్రశ్నించారు. ఇలాంటి మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దె దించి జనసేన తెలుగుదేశం ప్రభుత్వాన్ని స్థాపించేందుకు జనం కూడా సిద్ధం అంటున్నారని తెలియజేసారు. తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు యలవర్తి లక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం కోసం అనేక అబద్ధపు వాగ్దానాలు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆరోపించారు అందులో భాగంగానే మద్యపాన నిషేధం చేస్తానని మద్యాన్ని తన ఆధీనంలో తెచ్చుకుని తాడేపల్లి ఖజానాన్ని నింపుకుంటున్నారని ఆరోపించారు ఇలాంటి సీఎంని ఇంటికి సాగనంపటానికి రాష్ట్ర ప్రజల కు రానున్న ఎన్నికలు చక్కటి అవకాశం అని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ జగన్మోహన్ రెడ్డి మహిళలు నా తోబుట్టువులు అంటూనే తను అమ్మే కల్తీ మద్యం ద్వారా ఎంతోమంది మహిళల తాళిబొట్లు తెంచేసాడని వాళ్ళ ఉసురు ఊరికే పోదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ ముఖ్యమంత్రికి మహిళలే తగిన రీతిలో బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ నాయకులు దేవగిరి శంకర్ ,ఈపూరి సురేష్ ,తెలుగుదేశం తరపున పట్టణఅదక్షులు గోగినేని రామరావు, రాష్ట్ర చేనేత విభాగం నాయకులు తాడిపత్రి మల్లికార్జునరావు, మాజీ కౌన్సిలర్ రాష్ట్ర మహిళా కార్యదర్శి దున్నా జయప్రద, శివ సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డి గెలిస్తేనే వాలంటీర్లకు ఉద్యోగం: వరికూటి అశోక్ బాబు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: వాలంటీర్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైన్యం అని మళ్లీ తిరిగి జగన్మోహన్ రెడ్డి గెలిస్తేనే తమ వాలంటీర్ ఉద్యోగాలు ఉంటాయని గ్రహించి జగన్మోహన్ రెడ్డి గెలుపుకోసం వాలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలం టీర్లుగా తమకు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిం చాలని దానితోపాటు సముచిత గౌరవ వేతనం అంది స్తూ సమాజంలో తమకి తగిన గౌరవాన్ని కల్పించారని గుర్తు చేసుకోవాలన్నారు,రాజకీయ నాయకులు కంటే కూడా వాలంటీర్లకే ప్రజల్లో ఎక్కువ గౌరవం కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు,వేరే పార్టీ అధికారంలోకి వస్తే తమ వాలంటీర్ ఉద్యోగాలు పోయి,జన్మభూమి కమిటీలు వస్తాయని దానిని గుర్తె రిగి రాష్ట్రంలో తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా పనిచేయాలన్నారు.ప్రతి వాలంటీర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ఐదు కుటుంబాలను మార్చగలిగితే జగన్మోహన్ రెడ్డి గెలుపు సునయాసమవుతుందని గ్రహించి పనిచేయాలని సూచించారు,ప్రతి ఏడాది వాలంటీర్లను గౌరవిస్తూ పురస్కారాలు అందించడంతోపాటు మీ సేవను ప్రజలకు తెలియజేస్తున్న ఈప్రభుత్వాన్ని కాపాడు కోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పురస్కారం అందుకున్న వాలం టీర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లమాటి మోహనరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు,పిఎసిఎస్ అధ్యక్షులు గాజుల భాను ప్రకాష్, మాజీ జెడ్పిటిసి విష్ణుమొలకల వెంకటేశ్వరరావు,వైస్ ఎంపీపీ శివ పార్వతి,కోఆప్షన్ సభ్యులు సువర్ణ రాజు, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షలకు సర్వం సిద్ధం

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్లు మూసివేత**

**పరీక్షా కేంద్రాలకు స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్‌కు అనుమతి లేదు**

**మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు జరిగే గ్రూప్ -2 వ్రాత పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి తెలియజేశారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో జరిగే గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ వ్రాత పరీక్ష సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని తెలిపారు. గ్రూప్-2 పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద అర్మ్డ్ గార్డులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట అనుమానాస్పద వ్యక్తులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. గ్రూప్ 2 స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, పరీక్షలు జరుగు సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం తిరుగుతూ ఉంటాయని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలో కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పక డ్బందీగా, అప్రమత్తంగా విధులు నిర్వర్తిం చాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశిం చారు. జిల్లా వ్యాప్తంగా 49 కేంద్రాలలో పరీక్ష జరుగుతాయని, జిల్లాలో మొత్తం 21,565 వేల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థులు హాల్ టిక్కెట్స్‌లో సూచించిన నియమ, నిబంధనలు కుణ్ణంగా చదువుకొని, వాటిని పాటించాలని, పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేదన్నారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు ఎవరైనా అభ్యర్థులు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియచేశారు.

# నరేంద్ర వర్మకే బాపట్ల

**ఎట్టకేలకు నరేంద్ర వర్మ కే బాపట్ల అసెంబ్లీ టికెట్**

**టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించిన చంద్రబాబు**

**బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం సంబరాలు**



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వేగేశన నరేంద్ర వర్మ పేరు ఖరారు చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన తొలి జాబితాలోనే నరేంద్ర వర్మ పేరు చోటుచేసుకుంది. టికెట్ వస్తుందా! రాదా! అనే రకరకాల ఊహాగానాల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠ తొలగింది. ఎట్టకేలకు నరేంద్ర వర్మకే టికెట్ దక్కింది.

చంద్రబాబు నాయుడు శనివారం ప్రకటించిన తొలి జాబితా లోనే నరేంద్ర వర్మ పేరు ఖరారైంది. వాస్తవానికి ప్రతిసారి ఎన్నికల్లో బాపట్ల ఒక ఉత్కంఠ గా మారుతూ వస్తోంది. చివరి నిమిషం వరకు తెలుగుదేశం అభ్యర్థిని ఖరారు చేయని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయితే ఈసారి బాపట్ల టికెట్ 15 నెలల క్రితమే నరేంద్ర వర్మ ను పేరు ప్రకటించడం జరిగింది. 2022 డిసెంబర్ 9వ తేదీన బాపట్లలో జరిగిన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు సభా వేదిక పైనుండి నరేంద్ర వర్మ పేరును ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ వస్తున్న నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గ పార్టీ బాధ్యుడిగా వ్యవహరిస్తున్నారు. పార్టీ అమలు చేసే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ పార్టీ అధిష్టానం కను సన్నల్లో మెలుగుతూ వస్తున్నారు. తాజాగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంతో ప్రతి మహిళని స్వయంగా కలసి చీరలను పంపిణీ చేస్తున్నారు. ఒకపక్క వేగేశన ఫౌండేషన్ సేవా పాటు పార్టీ కార్యక్రమాలను కూడా అనుసంధానం చేస్తూ ఈ నియోజకవర్గంలో ఒక సమర్థవంతమైన



నాయకుడిగాఅనేక సేవా కార్యక్రమాల ద్వారా మంచి పేరు గడించారు. ఇదే సందర్భంలో పార్టీ బలోపేతానికి, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత కోసం విస్తృతస్థాయిలో సేవలందిస్తున్న నరేంద్ర వర్మ పేరును ప్రకటించటంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. 2024 ఎన్నికల్లో బాపట్లలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని చంద్రబాబుకు బాపట్ల సీటు కానుకగా ఇస్తానని నరేంద్ర వర్మ అంటున్నారు. నాలుగు సార్లుగా అధికారానికి దూరమైన బాపట్ల ను ఈసారి ఎట్టకేలకు గెలిపించి తీరుతామని నరేంద్ర వర్మ ఘంటా పథంగా చెప్తున్నారు.

# విధ్వంస జగన్ పాలనను గద్దె దించాలి

**బిజేపితోనే దేశం సుభిక్షం, రాష్ట్రం అభివృద్ధి**

**– ఒంగోలులో బిజేపి ప్రజా పోరు యాత్రలో అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్**





ఒంగోలు, మేజర్‌న్యూస్: విధ్వాంస జగన్ పాలనను గద్దె దించాలని, బిజేపితోనే దేశం సుభిక్షం, రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని బిజేపి అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బిజేపి ప్రజా పోరు -2 యాత్ర ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్యయాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులో ప్రజాపోరు యాత్ర ప్రారంభించారు. ఉదయం 10 గంటల నుండి ప్రధాన కూడళ్ళు అయిన కర్నూల్ రోడ్ ప్లై ఓవర్ బ్రిడ్జీ మీదగా కొత్త కూరగాయల మార్కెట మీదగా యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్యయాదవ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రములో జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత అమరావతిలో ప్రజా వేదిక కూల్చివేత తో ప్రారంభమైన విధ్వంచ కాండ కొనసాగుతూనే ఉన్నదన్నారు. జగన్‌రెడ్డిని గద్దెదింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొగంటి శ్రీనివాసరావు, శివారెడ్డి, డి. శివాజీ యాదవ్, కె. నాగేశ్వరరావు, పి. దామోదర్, కాటా రాధాకృష్ణ మూర్తి, కొఠారి సుధాకర్ యాదవ్, ఐ. సీతారామయ్య, సిగ్గెం శ్రీనివాసరావు, అనిల్, సంజీవ కుమార్ యాదవ్, శ్రీనివాసరావు యాదవ్, విజయ్ మోడీ, సత్యవతీ, కృష్ణ వేణి, పూని లక్ష్మి, గుత్తుం రంగనాథ్, గుత్తుం సత్యనారాయణ, రాజ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.